REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | 18-4-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ; మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 16

# హైకమాండును నిర్లక్ష్యంచేస్తున్న సంజీవరెడ్డి!

## సంజీవరెడ్డి చిత్తశుద్ధిరాహిత్యమే సంప్రతింపుల విఫలతకు కారణం

---

## చర్చల విఫలతనుగూర్చి కాంగ్రెస్ అధ్యక్షునికి డాక్టరు చెన్నారెడ్డిగారి నివేదిక

కాంగ్రెసు అధ్యక్షుడు అన్నా, కాంగ్రెసు అధిష్ఠానవర్గ మన్నా, ప్రదేశ్ కాంగ్రెసు నాయకులలో లక్ష్యం తగ్గిందనడానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్ష పదవి విషయంలో సంజీవరెడ్డిగారు అవలంబిస్తున్న వైఖరికి మించి వేరే తార్కాణమవసరం లేదు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ఇక్కడ మూడురోజులు ఉండి, వర్గాలు ముఠాలు లేకుండా కాంగ్రెసు సంఘాలు పనిచేయడం నేర్చుకోనిపోతే కాంగ్రెసు పతనమై, ప్రజాస్వామిక వ్యతిరేక శక్తి అయిన కమ్యూనిస్టుపార్టీ బలంలోకి వచ్చే రోజు దూరంలో లేదని కాంగ్రెసు వాదులందరికీ చెప్ప ప్రయత్నించారు. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ పరిరక్షణ విషయమై కాంగ్రెసు అధిష్ఠానవర్గ నాయకులు పడుతున్న ఆతురతలో యే కొద్ది భాగమైనా ప్రదేశ కాంగ్రెసు నాయకులకు వుంటే, సంజీవరెడ్డి-చెన్నారెడ్డి సంభాషణలు విఫలమయ్యేవి కావు.

ఈ చర్చల సందర్భంలోను, కాంగ్రెసులో ఐక్యతాసాధన విషయంలోను, సంజీవరెడ్డిగారు మొదటినుంచి చిత్తశుద్ధి రాహిత్యాన్నే ప్రదర్శించారు. ఈయన పార్టీ నాయకుడుగా ఎన్నికైనప్పుడే, ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోను అప్పటివరకు మంత్రులుగా ఉన్న వారితోనే క్రొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయమని ధేబర్ భాయి సూచించారు. అలా చేయలేకపోతే ఎనిమిది తొమ్మిదికి మించని సంఖ్యలో మంత్రివర్గాన్ని నిర్మించవలసిందని సూచించారు. ఈ రెండు సలహాలను సంజీవరెడ్డిగారు ఖాతరుచేయలేదు. పైగా 13 మందితో, ఒకరు ఇద్దరు తప్ప, అంతా తన అనుయాయులతోనే మంత్రివర్గాన్ని నిర్మించారు. ఆ తరువాత మాజీ కృషికార్ లోక్ పార్టీకి చెందిన వారికి తగుస్థానం యివ్వడం అవసరమని, ఇది ఆపార్టీకి కాంగ్రెసు అధిష్ఠానవర్గం యిచ్చిన హామీల్లో ఒకటని ధేబర్ భాయి వత్తిడిచేసినప్పుడు శ్రీ అన్నగాని భగవంతరావును మంత్రి చేశారు. తాయన పదవీస్వీకారం చేసిన మరునాడే ఒక ప్రకటనచేస్తూ తనకు కె. యల్. పి. తో సంబంధమే లేదని వెల్లడి చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు గత నెల హైదరాబాదుకు వస్తున్నారని తెలిసిన తరువాత, తను కూడా పోయి లాంఛనంగా ఆహ్వానించి, ఆయన వచ్చే ఒకరోజుముందు శ్రీ వి. బి. రాజుద్వారా డాక్టర్ చెన్నారెడ్డిని పిలిపించుకొని, "రాజీ సంభాషణలు" ప్రారంభించారు. ధేబర్ భాయి అందరినీ కలుపుకోపోవలసిన ఆవశ్యకత గురించి ఉద్బోధిస్తే "ఇదిగో చెన్నారెడ్డిగారితో మాట్లాడుతున్నాను, ఐక్యతచేకూర్చడానికి అన్నివిధాలా కృషి చేస్తున్నా"నని చూపగలిగారు. అయినా ఆయన యింకా నగరంలో ఉండగానే తన సహచరులైన వి. బి. రాజు, కె. వి. నరసింగరావుగారలు, తన సమక్షంలోను, డాక్టర్ చెన్నారెడ్డి సమక్షంలోను, కాంగ్రెసు అధ్యక్షునికి ఇచ్చినమాటను ఉల్లంఘించి తెలంగాణా ప్రాంతీయ సంఘానికి అధ్యక్షుడుగా అచ్యుతరెడ్డికి అనుకూలంగా ప్రచారం కొనసాగించారు. రంగారెడ్డిగారిచేత ఆయన పేరును ప్రతిపాదింపచేశారు. ఇందుకోసమే ధేబర్ భాయి, వి. బి. రాజు, కె. వి. నర్సింగరావుగార్లను తీవ్రంగా హెచ్చరించారు కూడా.

ఇక ధేబర్ భాయి వెళ్ళినతరువాత కొనసాగించిన చర్చలు డాక్టర్ చెన్నారెడ్డిగారికి ఆశ్చర్యాన్ని కలిగించాయని తెలుస్తుంది. ఆయన ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షపదవిని తమ వర్గంలోని వారికి ఇవ్వమని, శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గంలోను, ఇతర శాసనసభా సంఘాలలోను తమ వర్గానికి తగు ప్రాతినిధ్యం ఇవ్వాలనికోరితే, శాసనసభాపార్టీ కార్యవర్గంలోని 20 స్థానాలలో 8 స్థానాలు ఇస్తామని అందులోను లచ్చన్నగారిని తీసుకోవద్దని సంజీవరెడ్డిగారు చెప్పారట. లచ్చన్నగారిపై కొన్ని ఆరోపణలు విచారణలో వున్నాయి కనుక వారి స్థానాన్ని అంతగా అయితే ఖాళీగా వుంచుతామన్నారట.

ఇలా ఈ విషయాలపై చర్చ జరుగుతూ ఉండగానే అల్లూరివారి రాజీనామాను, వారి తరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుని ఎన్నికల తేదీని (ఏప్రిలు 24 తేది) సంజీవరెడ్డిగారు వెల్లడిచేశారు. మన సంభాషణలు పూర్తికాకముందే ఇలా ఎన్నికల తేదీని ప్రకటించడం పద్ధతి కాదని చెన్నారెడ్డిగారు అంటే, నియమావళి ననుసరించి జరుగవలసిన కార్యక్రమానికీ, మన సంభాషణలకు సంబంధం లేదని ముఖ్యమంత్రిగారు ప్రత్యుత్తర మిచ్చారట. ఇంతేకాక, తమ వర్గంలోనే ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షపదవికి పోటీ చేయదలచారని తెలిసి, వి. బి. రాజు, సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డిగారలను, ఏ విధముగానైనా ఏ.సి.ని ఒప్పించి అధ్యక్షపదవిని ఆశించకుండా చూడమని ఆదేశించారు. వీరు పిడతల రంగారెడ్డిగారిని అధ్యక్షుడుగా ఎన్నిక కానివ్వమనీ, ఆ తరువాత మంత్రివర్గంలో స్థానమిస్తారని ఏ. సి. కి చెప్పారట. రెండురోజులపైన మంత్రులు ఏ. సి. వెంటతిరగడంతప్ప వేరే పని

—మిగత 12.వ పేజీలో

## ఆత్మకూరు ఉపఎన్నిక

### జూనులో శ్రీ గోపాలరెడ్డిగారి రాజీనామా

కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖా మాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, ఆత్మకూరు శాసన సభ్యత్వానికి జూను నెలలో రాజీనామా ఇస్తారని తెలుస్తున్నది. ఉపఎన్నిక ప్రస్తావన ఆ తర్వాతనే వుంటుంది.

సోషలిస్టులు మాత్రం వెంటనే రాజీనామా ఇవ్వాలని ఆందోళన చేస్తున్నారు. కాని ఎన్నికల చట్టంలో ఇలాంటి నిర్బంధమేమీ లేదు. అసలు ఇప్పటికేరాష్ట్ర శాసనసభ్యుడు కేంద్రమంత్రి అయినట్లు లేదు.

## అగ్రనాయకులు ఆక్షేపించకుంటే పిడతల్జీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు

## హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

ప్రతియింట నుండదగిన సంజీవిని!

**ఆరోగ్య లేహ్యము**

మీరు ప్రతిదినము రాత్రి కొలదిఆరోగ్యలేహ్యము సేవించిన ప్రొద్దుననే పెక్కుసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిమూత్రము, పాలు మాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధి పరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగా నుంచును.

అజీర్ణము, ఆకలిమాంద్యము, కడుపునొప్పి, వుబ్బరము, పురిటేపులు, వాతపైత్యము, కీళ్లనొప్పులు, మంటలు, తిమ్మిర్లు, నిద్రరాకుండుట ఇత్యాదులను పోగొట్టుటలో అమోఘమైన దివ్యౌషధము. మలబద్ధకమున్నవారు నిర్లక్ష్యముచేయక ఆరోగ్యలేహ్యమును సేవించి మలబద్ధకమును మాన్పవలెను. లేనియెడల అనేకములైన వ్యాధులు శరీరమునచేరి ఆరోగ్యమును పాడుచేయును. ఇది బిడ్డలు మొదలు వృద్ధులవరకు, గర్భిణీ స్త్రీలు సహితము వుపయోగించవచ్చును. పథ్యమేమియు లేదు.

20 తులముల డబ్బీ 2-0-0 — శాంపిల్ డబ్బీ 0-6-0

☞ అన్ని మందుల షాపులలో దొరకును.

— బాబిలాన్ ఫార్మసీ —

సుబేదారుపేట :: నెల్లూరు.




# మారుతి సంకల్పము

(గతసంచిక తరువాయి)

సంపాతివలన సీత మునుగడ తెలిసిన వానరులు ప్రాయోపవేశమును విరమించి రామకార్యము నెరవేర్పవలెనని యుత్సాహముతో సంపాతిని "ఆ రావణుడెవ్వడు? ఎచ్చోట వాని దేశము గలదు" మొదలగు వివరములను చెప్పుమని యడిగిరి. అప్పుడు వారికి సంపాతి తనపుత్రుడగు సుపార్శ్వుడు రావణుండు దక్షిణపురికిగా లవణసముద్రము మీదుగా రాముని భార్య సీతను గొనిపోవుటను చూచెననియు, లంకాపురి వచ్చుటకి సరిగా నూఱుయోజనముల దూరమున చుట్టును సముద్రముచే నావరింపబడి యున్నదనియు తెలియజేసెను. పూర్వము సంపాతి ఱెక్కలు మాడి వింధ్యపర్వతముపైబడి నప్పుడు ఆ గృధ్రరాజు మెల్లగా ప్రాకులాడుచు అచ్చటికి దాపుననున్న నిశాకరమహర్షి యాశ్రమమునకేగి మహర్షికి తన దుస్థితిని తెలుపుకొనగా ఆ మహాత్ముడు సంపాతి నూరడించి, "వాయసా! నీ ఱెక్కలు, నీ బలిమి మరల రాగలవు. కాని ఇప్పుడుకాదు. నీ వలన మహత్తరమైన రామకార్యము జరుగవలసియున్నది. ఇక్ష్వాకువంశమున శ్రీరాముడు జన్మించును. కాలవశమున వనవాసము చేయుచున్న రాముని ధర్మపత్ని సీతను లంకాపురాధీశుడు రావణుడపహరించును. ఆ సీత మహాపతివ్రత. రావణుడొసగిన భోజ్యపదార్థములను స్వీకరింపదు. అది కనిపెట్టి దేవేంద్రుడామెకు అమృతమును దెచ్చి ఇచ్చును. దేవేంద్రుడొసగిన అమృతములో మీది భాగమును సీత తన భర్తకు, మఱిదికి నేలపైబెట్టును. రాముని దూతలు వానరులు ఆ సీతను వెదకుచు నిటకు రాగలరు. అప్పుడు నీవు వారికి సీతవృత్తాంతమును దెలిపి సముద్రలంఘనమునకు పథమును గూర్పుము. అనంతరము నీకు నీ ఱెక్కలు రాగలవు" అని చెప్పియుండెను.

ఈ వృత్తాంతము జరిగి అప్పటికి వేలేండ్లు గడిచినవి. ఎప్పుడు సంపాతి వానరులకు సీత వృత్తాంతము తెలియించెనో అప్పుడే మహర్షి వరము ప్రకారము అతనికి ఱెక్కలు పుట్టెను. తొల్లింటి బలిమి, తేజస్సు పునఃప్రాప్తమయ్యెను. అంత సంపాతి వానరులజూచి తనకు ఱెక్కలు వచ్చుట రామకార్యసిద్ధికి సూచనమని చెప్పి వారిని ఆశీర్వదించి గగనమున కెగిరిపోయెను. సింహబలురైన వానరశ్రేష్ఠులు సంపాతివలన సీతయున్న స్థలము తెలిసికొనినవారై అమితోత్సాహముతో సముద్రపు టొడ్డునకు వచ్చిచేరిరి. కాని మహోదధియంతరముగా ఘోషించుచు ప్రవహించుచు అనంతము మాడ్కి దెలియరాని అంతముగలిగిన కడలినిగాంచి వానరులు నిస్పృహ చెంది విచారముతోడ, "మన మీ సముద్రము నెట్లు దాటి లంకాపురము చేరగలము? సీతను గాంచి ఎట్లు మఱలిరాగలము?" అని ఖిన్నవదనులై మ్రాన్పడిరి. అట్లు విషాదభరితులై యున్న వానరులనుజూచి యువరాజు అంగదుడు, "సైనికులారా! మీరు భయపడవలదు. చింతపడుటకిది సమయముకాదు. విషాదము మహాదోషము. విషాదము పురుషుని ప్రతాపహీనునిజేసి చంపును. సాధింపవలసిన కార్యమెంత కఠినమైనను పురుషుడు ధైర్యసాహసములను వీడుట తగదు. విజయమునకు ధైర్యము మూలము. విషాదము సర్వనాశనమునకు కారణము కాగ కార్యము సిద్ధింప జేరదు" అని పథ్యమును వచించి వారి నందఱి నూరడించెను.

తరువాత అంగదుడు వానరుల నందఱిని చేరబిలిచి, "యోధులారా! మీలో నెవ్వరు ఈ సముద్రమును దాటి పోగలరు? ఎవరు సుగ్రీవుని వాక్యమును సత్యము చేయగలరు? ఎవరు నూరుయోజనములను దాటి రామకార్యమును నెఱవేర్పగలరు? ఎవరు మనలందఱిని సుగ్రీవుని శిక్షకు పాత్రులు కానీయరు? సీతను గానక మనము కిష్కింధకు మఱలిపోవుట అసంభవము. ఓ వీరులారా! మీ బలపరాక్రమము లమోఘములు. మీ ధైర్యసాహసములు నిస్సందేహములు. మీ శక్తిసామర్థ్యములు అపారములు. కాన మీలో నెవ్వని కెవ్వని కెంతెంత దూరము దాటగల శక్తిగలదో చెప్పుడు" అని అడిగెను. అంత గజుడను వానరుడు పది యోజనములు, గవాక్షుడు ఇరువది యోజనములు, గవయుడు ముప్పదియోజనములు, శరభుడు నలుబది యోజనములు, గంధమాదనుడు ఏబదియోజనములు, మైందుడరువది యోజనములు, ద్వివిదుడు డెబ్బదియోజనములు, సుషేణుడు ఎనుబదియోజనములు దాటగలమని చెప్పిరి. అట్లు వారందఱు తమతమ బలముల చెప్పుచుండగా వయోవృద్ధుడైన జాంబవంతుడు యువరాజుతో, "నే నిప్పుడు ముసలివాడనగుటచే తొల్లింటి శక్తి ఉడిగినది. అయినప్పటికి రాజకార్యమును నెఱవేర్చుటయందు నా శక్తికొలంది ప్రయత్నించెదను; నేను తొంబదియోజనములు మాత్రమే దాటగలను. కనుక లంకకు చేరుటకు నాశక్తి చాలదు. నావలన మన కార్యము సిద్ధింపదు" అని తనబాధను తెలిపెను. అప్పుడు యువరాజు వానరులకు తన శక్తిసామర్థ్యమును తెలుపుచు, "నేను సునాయాసముగా నూరు యోజనములను దాటి లంకాపురి చేరగలను. కాని మరల తిరిగివచ్చుటకు నా శక్తి యుండునాయను సంశయముగా నున్నది" అనెను.

యువరాజుమాటలు విని జాంబవంతుడు, "రాజపుత్రా! నీ అపారమైన శక్తిని శంకించుటకు వీలులేదు. నీవు నూరుయోజనములే కాదు; వేయి యోజనములుగూడ నిస్సందేహముగా దాటగలవు. భృత్యుల కాజ్ఞాపింపవలసిన యజమానుడే స్వయముగా కార్యము చేయుట తగదు. యువరాజవైన నీవు ఈ కార్యము చేయుట యుక్తముగాదు. రాజు స్వయముగా కార్యము చేయబూనుటవలన రాజ్యపాలన నైపుణికి రక్షణకు దెబ్బతగులును. రాజు సైన్యమును రక్షింపదగినవాడు. భర్త అన్నివిధముల భార్యను కాపాడునట్లు, సేవకు లెల్లప్పుడు తమయజమానుని రక్షించుకొనవలెను. నీవు క్షేమముగానున్న మేమెట్టి కార్యమునైనను సాధింపగలము. నీకే మాకు మూలాధారము" అనిచెప్పి జాంబవంతుడు ఆచ్చోట ఏకాంతముగా నొకప్రక్కన పెదవి కదపక వానరుల మాటలు వినుచుండిన సూర్యాగ్రేసరుడగు హనుమంతు నొక్కపరి చిఱునవ్వు మోముతో జూచి, "రాజపుత్రా! నీ కార్యమెన్నటికి చెడదు. ఆచ్చోట నిశ్శబ్దముగా కూరుచుండియున్న వాయునందనుడే కార్యమును సఫలముగా సాధింపగలడు," అని చెప్పి హనుమంతుని వారి మధ్యకు పిలిచికొని వచ్చెను.

అంత జాంబవంతుడు [illegible] వానరసైనికులు కార్యవిహీనులై విచారవదనములతో నుండుటగాంచి హనుమంతుని సముద్రలంఘనమునకు ఉత్సాహపఱచుచు "ఓ హనుమంతుడా! సూర్యసూనా! సకలశాస్త్రకోవిదుడవైన నీవేల ఒంటరిగ నొకమూల ఏకాంతమున విశ్రమించియున్నావు? నీవు బలపరాక్రమములందు వానరరాజు సుగ్రీవునితో సమానుడవుకావా? నీవు మా కందఱికంటె మిన్నయగు శక్తిసామర్థ్యములు గలవాడవు. యోధాగ్రేసరుండా! ఆ రామలక్ష్మణులతోసాటి నీవు సరితూగగలవు. వీరు! ఱెక్కలుగల తేజస్వియగు గరుత్మంతుడు సముద్రమధ్యమందలి శరవేగమున దాటిపోవుటను జూచియుంటివి. ఆ గరుడుని ఱెక్కలబలిమి నీ దీర్ఘబాహువులందు గలదు. కాన నీవు వేగమునందు, మగంటిమి యందు ఆ వైనతేయునితోసాటి. నీకు బుద్ధిబలము, దేహదార్ఢ్యము తేజోపరాక్రమములు సకలభూతములందున్న వానికంటె హెచ్చుగానున్నవి. నీతోసాటియైన వేఱొక వానరుడు మఱియొకండు లేడు. నీకే నీ ప్రతాపమును, జ్ఞానమును ఎఱుగకున్నావు.

వాయుపుత్రా! అప్సరసలలో ఉత్తమోత్తమురాలు పుంజికస్థలయను దేవతాస్త్రీ శాపవశమున కుంజరుడను వానరేంద్రునకు పుత్రికయై జన్మించెను. ఆమెయే నీతల్లి అంజనాదేవి. కేసరియను వానరశ్రేష్ఠుని పరిణయమాడెను. ఆమె కోరినరూపము నెత్తగల కామరూపిణి. ఒకనాడామె మనుష్యరూపమును ధరించి సర్వాంగసుందరియై పర్వతాగ్రమున విహరించుచుండగా వాయుదేవుడామె విలాసిని సౌందర్యమునకు ముగ్ధుడై మనసుగొని యామెను దృఢముగా కౌగిలించుకొనెను. అప్పుడామె క్రోధముచే మండిపడుచు "ఓరీ! దురాత్మా! ఎవడవు నీవు? నా పాతివ్రత్యమును భంగపఱుచుచున్నావు?" అని అడుగగా వాయుదేవుడామెతో "ఓ సుందరాంగీ! కోపింపవలదు. నేను నిన్ను శారీరకముగా పీడింపను. నీ అపురూపమును మోహించి హృదయపూర్వకముగా నిన్ను పరిశీలించితిని. అందువలన నీపాతివ్రత్యమునకు భంగము వాటిల్లదు. నా ఈ స్వల్పకాలాలింగనముచే నీకు నాతో సమానుడైన వీర్యవంతుడు, బుద్ధిమంతుడునైన పుత్రుడు పుట్టగలడు. అతడు వానరజాతిలో కెల్ల జ్ఞానవంతుడు, పరాక్రమశాలి, మహాతేజోబలశాలియగును" అనిచెప్పి వాయుదేవు డంజనాదేవిని శాంతపఱచి వెళ్ళెను. ఆ వరపుత్రుడవైన నిన్ను అంజన ఒక గుహయందు ప్రసవించెను.

"ఓ పవనపుత్రా! నీవు పసిబాలుడవుగా నున్నప్పుడు ఉదయించుచున్న సూర్యునిగని అది పండని భ్రమించి, దానిని తినవలెనని పైకెగసి ఆకాశమున శరవేగముతో బోయితివి. నీవు ఏమాత్రము అలసట లేకుండ, భయములేకుండ సూర్యునికడకు చనుటను జూచి దేవేంద్రుడు లోకబాంధవుని రక్షింపగోరి నీపై తన వజ్రాయుధమును విసరెను. వజ్రాయుధఘాతమునకు నీవు పర్వతముపైబడగా నీ కుడిచెక్కిలి చీలెను. కావుననే నీకు హనుమంతుడని పేరువచ్చెను. నీ దుస్థితినిజూచి నీ జనకుడు వాయుదేవుడు ఆగ్రహము గొంది ముల్లోకములందు వీవకుండ స్తంభించి పోయెను. వాయువు వీవక సమస్తప్రాణులు నూపిరాడక కలతచెందెను. అప్పుడు దేవత లందఱువచ్చి వాయుదేవుని ఆగ్రహము శాంతపఱచి నీకు వరము లొసగిరి. బ్రహ్మ, ఇంద్రుడు ఒసంగిన వరప్రభావములవలన

—తరువాయి 11 వ పేజీలో

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond Jubilee
1898 1958
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17.

కాకర్ల
కామాక్షయ్యగారి పక్షవాతనివారణి దివ్యౌషధి
మా "ధన్వంతరీశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, రక్తవాతం, చచ్చు, తిమ్మిర్లను వ్యాధిలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 22/3, కాకర్లవారివీధి - నెల్లూరు.




# కృపలానీ పార్టీని— నెహ్రూ ప్రభుత్వాన్ని— జయప్రకాష్ జనాన్ని నడపడం

నెహ్రూకు చికాకు ఎక్కువైనది. కొంత విశ్రాంతి ఆయనకు నిజంగా అవసరమనీ, అది సద్దసేవారు దేశహితైషులు కారనీ కూడా కొన్ని వ్యాఖ్యలు వెల్వడినవి. ప్రధాన మంత్రిగా మరొకరు వుంటూ, పార్టీ నాయకుడుగా నెహ్రూ వుండడం ఇకమీద చాలా బాగా వుంటుందని కూడా కొందరు వ్యాఖ్యానించారు.

బర్మాలో యూనూ చాల కాలం ప్రధానిగా వుండి, కొంతకాలం విశ్రాంతిని పొంది, తిరిగి యధాస్థానాన్ని చేరుకున్నాడు. నెహ్రూ ప్రస్తుతం విశ్రమించినచో, బహుశా ఆవిధముగా జరుగుతుందా? బర్మా సంగతి ఏమోగాని, ఇండియాలో అట్లనలేము. ఆయన ప్రధాని పదవినుంచి విరమించినపిదప తలఎత్తే

ఈ విధంగా కృపలానీపార్టీని, నెహ్రూ ప్రభుత్వాన్ని, జయప్రకాశ్ జనాన్ని నడిపిస్తే, మిగిలిన పార్టీలవారు వీరికి సహకరిస్తారో లేక ఎదిరిస్తారో లేక రెండూ సమయమునుసరించి చేస్తారో సాయపడుతూవుంటారు. ఆశిష్టాలు చాలవరకు లోపించగలవు. మిగిలినవి పెద్ద పార్టీలో చేరి అతివాద, వామపక్షాలుగా వుండవచ్చును.

ఇక కాంగ్రెస్ పార్టీని కలిమిగలవారి వైపు నుంచీ, లేక మత-కుల దృక్పధాలనుంచీ ఎదిరించేవారికి అసలు తావే లేకపోవచ్చును.

మేమన్నట్లు జరిగితే, గిరిగితే, ఇట్లావుంటుంది వ్యవహారం. ఇంతకన్న మంచిమార్గం దేశానికిలేదు.

ఇట్టి పద్ధతిని చిహ్నమాత్రంగా రష్యాలో లెనిన్ ప్రవేశపెట్టినాడు; పార్టీలో స్వేచ్ఛగా అభిప్రాయభేదాలను తర్కించనిచ్చేవాడు; తనకు సమానులైనవారినీ, తనకంటె కొన్ని అంశములందు అధికులైనవారినీ ఆదరించాడు; తన పార్టీకి సమీపంగా వున్నవారిని దగ్గరకు తీశాడు; అందువల్లనే లెనిన్ హయాంలో సోషలిస్టు రివల్యూషనరీ నాయకుడు, ట్రాట్స్కీ వంటి మహావ్యక్తి రాణింపును వచ్చినారు.

స్టాలిన్ హయాంలో యీ కథంతా అడ్డం తిరిగింది. తన వాక్యమే వేదమయినది. అందుకు కొంచెం కడ-ఎదరుగావుండే వారం దర్నీ ఆయన హతమార్చినాడు. అతడి క్రూరత్వానికి భయపడి, అడగివుండి, అతని మరణానంతరం కొందరు తిరగబడినారు! వీరిలో క్రుశ్చేవ్ అగ్రగణ్యుడు. కాని, చివరకు స్టాలిన్ క్రూరంగా సాధించినది, ఈయన శాంతంగా సాధించాడు. మధ్యలో వెరియాను మాలెంకోవ్ కాజేయడం ఒకటి కేవలం స్టాలిన్ ఫక్కీలో నడిచింది. దానికికూడా క్రుశ్చేవ్ అంగీకారం వున్నది.

అందువల్ల, మళ్ళీ లెనిన్ దగ్గరకు వెళ్ళాలంటే, లెనిన్ నామస్మరణ చేస్తేచాలదు. చిహ్నమాత్రంగా ఆయనప్రవేశపెట్టిన అభిప్రాయ స్వాతంత్ర్యాన్ని పార్టీలో మొదట ప్రవేశపెట్టి, పిదప అవసరమైతే తమ అభిప్రాయాలను (పార్టీ వాటిని అంగీకరించనప్పటికీ) వారు ప్రకటించుకునే హక్కును ఇయ్యవలెను. కమ్యూనిజంకోసం జీవితాన్ని అంకితంగా చేసుకున్నవారికి ఒకత్రాటిలో మానసికం జరిగే అవకాశముండగా, యితరులకు దిక్కెక్కడ? ఇంట గెలిచి రచ్చ గెలవండి.

# కాంగ్రెస్‌కు, దేశానికి అవసరం

దుష్టశక్తులను ధీరోదాత్తతో, ధైర్యంతో ఎదుర్కొనే పటిమ అయనతర్వాతి ప్రధానికి వుంటుందా? ఇంతేగాక, నేడు దేబర్ ఎదుర్కొనే సమస్యలను అర్ధనైతేవ నులో నెహ్రూ ఎదుర్కొవలసివస్తే ఆలోపాద్రేకాలను ఎదుర్కొనే శక్తి యితరులకు వుండవద్దా?

అందువలన మనకు కావలసింది ప్రధాని నెహ్రూ. అంతట ఆయన అభిప్రాయాలకనుగుణంగా పార్టీని దిద్దుకొచ్చే దిట్ట ఒకడు కావలెను. కాగడాపెట్టి వెతికినా అటువంటివాడు తనపార్టీలో కానరాడు. వానిని ఎరువుదెచ్చుకోక తప్పదు. వానిపేరు ఆచార్య కృపలానీ. లోగా, ప్రెసిడెంటు కృపలానీకి, ప్రధాని నెహ్రూకు పడకనే కృపలానీ వైదొలగెను. కాని అచిరకాలంలోనే తిరిగి కృపలానీని ప్రెసిడెంటు పదవికి తాను బలపరచవలసి వచ్చింది; తనకొక్క వెన్నతేదనుకొండి, అది వేరేవిషయం.

ప్రస్తుతం మరలకృపలానీ తిరిగి యధాస్థానం చేరింది. కృపలానీ ఆమెను వెంబడించడం న్యాయం. దీని విషయమై నెహ్రూ బాగా ఆలోచించుకోవలెను. కృపలానీ కలిసివస్తే, యీ పార్టీని సంస్కరించేపని ఆరంభం కావలెను. కాంగ్రెసువాదు లనబడేవారి సంఖ్య కొంచెం తగ్గితే తరవాలేదు. తగ్గదమేమంచిది. కొంచెం సాహసించి, నెహ్రూ తన పార్టీని సంస్కరించవలెను.

ఇది జరిగితే, ఇక మిగిలింది బుద్ధిమంతుడైన జయప్రకాశ్ విషయం. ఈయన తన సంగతి తానే తేల్చుకున్నాడు. 'ప్రభుత్వాన్ని నెహ్రూ నడుపుతాడు; ప్రభుశక్తికి ఆయన అధికారి. జనశక్తిని నేను నడిపెదను. ఇద్దరం సహకరించి కృషిచేసెదము;' అని జయప్రకాశ్ ప్రకటించాడు.

కమ్యూనిస్టుపార్టీ తన అంగనిర్మాణాన్నీ, అభిప్రాయాలను కొన్నింటినీ మార్చుకున్నట్లు ప్రకటన జరుగుతున్నది. ఇందులో మా దృష్టిని విశేషంగా ఆకర్షించింది ఒకఅంశం. కమ్యూనిజం దేశంలో వచ్చినా, ప్రభుత్వాన్ని ఎదిరించే రాజకీయపక్షాలు వుండవచ్చునట.

ఇంతకుపూర్వం, స్టాలిన్ అనంతరం క్రుశ్చేవ్ చేసిన గాలిదుమారం సమయంలో, ఒక్క అమెరికన్ పార్టీమట్టుకే యిటువంటి ధోరణిని సూచించింది. యుగోస్లావియాలో సైతం యిటువంటి ప్రయత్నం కొంత జరిపించాలని కొంతకృషి జరిగెను గాని చివరకు అదేమీ కాలేదు.

అదీగాక రష్యాలో క్రుశ్చేవ్ చేసేపనికీ, మనదేశంలో ఆయన అనుచరులు చెప్పేదానికీ పొసగడంలేదు. తన పార్టీలోనే రెండవ అభిప్రాయంగానీ, విమర్శగానీ లోకానికి తెలియకుండా చేసేవారు, తమ ప్రభుత్వాన్నెదిరించే పక్షాలకు స్థానాన్ని చేతులారా కల్పిస్తారా?

ఐతే, యిది కేవలం 'ప్రచారం'గా, ఒకయుక్తిగా చెప్పిన మాటా? అది కాదని పిస్తుంది.

కమ్యూనిజంలో సిద్ధాంతరీత్యా ఈ విషయంలో పెద్దరగడ, గొడవ, రభసవున్నది.

కమ్యూనిజం వచ్చినతర్వాత, యితర దేశాలలోవలె పార్టీలు ఏర్పడవు, ఏర్పడవలసిన అవసరం వుండదు. కమ్యూనిజమును అంగీకరించిన వారిలో అభిప్రాయభేదాలు రాగలవు. అభిప్రాయానికొక కక్షవుంటుంది. పార్టీలో కక్షల స్వేచ్ఛకు అవకాశంలేకుంటే, ఇంకో పార్టీని ఏర్పరుచుకునే హక్కు వుండవలెను; వుండకపోతే, పార్టీలో ఆ సమయానికి అధికారంలో వుండేవారు శోభిస్తారు, మిగిలినవారు అణిగిపోతారు.

పూర్వం అసలు కమ్యూనిజంలో ఇంకో పార్టీ వుండరాదా? అంటే పరిహాసం చేసేవారు. అది మహాద్రోహంగా పరిగణించపడింది. కాని అనుభవంవలన, ఈ పరిహాసం వలన తమకే ఎక్కువనష్టం కలిగిందని కమ్యూనిస్టుపార్టీలో ఆనేకులకు తెలిసివచ్చినట్లున్నది. ఎట్లయితేనేమి, ఈ పార్టీ పూర్వపు అభిప్రాయం పోయి, క్రొత్త అభిప్రాయం వెల్వడడం గమనించదగిన విషయం.

కేవలం ఒకటి రెండు అభిప్రాయాలేగాదు. మొత్తం 'ఇజము'ను నీడి, క్రొత్తగా ఆలోచించవలసిన అవసరం కలిగింది. ఇతర పార్టీలన్నీ (ఆ మాట పైకిచెప్పినా, చెప్పకపోయినా) తమ 'ఇజము'లను తుంగలో తొక్కి, సూక్ష్మంగా ఆలోచించడానికి సిద్ధమవుతున్నవి. అట్లే కమ్యూనిస్టులుకూడా ప్రవర్తిస్తే, పిదప కనీసం సోషలిస్టులు, కమ్యూనిస్టులు పరిపరిధమంగా కలిసిరాచించే శక్తిగలవారైతే, ప్రపంచంలో సోషలిజం అనే బండి ముందుకు సాగుతుంది. మన దేశానికి సంబంధించినంతవరకు అంతా సోషలిస్టులే గనక వీరంతా తమ 'ఇజము'లను (అనగా కరుడుగట్టిన మతాలను) వదలిపెట్టి ఒకచోట కూర్చొని ఆలోచించుకుంటే బాగావుంటుంది. ముందాలోచన గలవారు చేసేపని యిట్లా వుంటుంది. లేదా, దాహమైనప్పుడే బావి త్రవ్వుకుందామంటారా, మీ యిష్టం!

మొదటిమార్గాన చరిత్రలో మీ అందరి కృషి స్వర్ణాక్షరాలతో లిఖింపబడివుంటుంది. రెండవమార్గాన మీరంతా (మీరంతా అంటే మనమంతా) నవ్వుల పాలవుతాము; ముందు తరాలవారు మన వెర్రిచేష్టలకు అశ్చర్యపడతారు.

# ఎద్దులు-చెత్తబండ్లు ఏలం

గూడూరు మునిసిపాలిటీ తాలూకు మూడు ఎద్దులున్నూ, నాలుగు చెత్తబండ్లున్నూ గూడూరు మునిసిపల్ కమీషనరుగారిచేగాని, వారిచే అధికారము పొందినవారిచేగాని 28-4-1958 తేది సాయంకాలం 4 గంటలకు మునిసిపల్ ఆఫీసు ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడును. వివరములను ఆఫీసు పనివేళల కాలమున తెలుసుకోవచ్చును.

—బి. జయరాం - కమీషనరు.
గూడూరు, 11.4.58.

## అంధ్రసభ సర్వసభ్య సమావేశము నోటీసు

పైసభ సర్వసభ్య సమావేశము 27-4-58 తేదిన సభాభవనములో ఉదయం 9 గంటలకు జరుపబడును. యావన్మంది సభ్యులు హాజరు కావలసినదిగా కోరడమైనది. చర్చనీయాంశములు సభ నోటీసుబోర్డులో చూడవలసినది. యీ సంవత్సరం చందాలుగాని, లేక పాత చందాలుగాని బాకీవున్న మెంబర్లు సభలో పాల్గొనుటకుగాని, ఓటు చేయుటకుగాని హక్కులేదు. గనుక సభ్యులందరు వారి వారి చందాలను 26-4-1958 తేది లోగా చెల్లించవలసినదిగా కోరడమైనది.

—కె. సుబ్బరామయ్య - సెక్రటరి.

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

అసలు నె 398/52 రు. ఇ. పి. నె 335/57 రు.

గూడూరు మునిసిపల్ కౌన్సిలు —వాది.
ముంజాలూరు చినవెంకటసుబ్బయ్య
... —ప్రతివాది.

యీ మెంబరున డిక్రీ అములులో యీక్రింద వమూదుపరచిన ప్రతివాది తాలూకు స్థిరాస్థిని 22-4-1958 తేదిన పై కోర్టువద్ద బహిరంగముగా ఏలము చేయబడును.

—సర్కారుపాట రూ. 3500/- లు.

షెడ్యూలు:- గూడూరు మునిసిపాలిటీ నె 18 రు బ్లాకు నె 3 రు వార్డు మిట్టపాళెంలో డోరు నె 47 రు: [తూ] పెరమారెడ్డివారిపందు [ద] వాకాటి లక్ష్మిదేవమ్మ గా॥ యిల్లు [ప] యం. రామక్రిష్ణయ్యయిల్లు [వు] బజారు రోడ్డు. యీహద్దులలో 6 అంకణముల పెంకుటిల్లు, 10 అంకణముల ఖాళీజాగా.

—కూరపాటి వెంకటరత్నమునాయుడు,
వాది అడ్వకేటు.

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 397 of 52. E. P. 334 of 57.

గూడూరు మునిసిపల్ కౌన్సిలు —వాది.
ముంజాలూరు చినవెంకటసుబ్బయ్య
... —ప్రతివాది.

యీ మెంబరున డిక్రీ అములులో యీక్రింద వమూదుపర్చిన ప్రతివాది తాలూకు స్థిరాస్థిని 22-4-1958 తేదిన పై కోర్టువద్ద బహిరంగముగా యేలము చేయబడును.

—సర్కారుపాట రూ. 4000/- లు.

షెడ్యూలు:- గూడూరు మునిసిపాలిటీలో నె 18 రు బ్లాకు నె 3 రు వార్డు మిట్టపాళెం, డోరు నె 44 రు: [తూ] బజారురోడ్డు [ద] ముంజలూరు రామక్రిష్ణయ్య యిల్లు [ప] బజారురోడ్డు [వు] ముంజలూరు రమణయ్య యిల్లు. యీ హద్దులలో 10 అంకణముల పెంకుటిల్లు.

—కూరపాటి వెంకటరత్నమునాయుడు,
వాది అడ్వకేటు.

జమీన్ రైతు
సంవత్సరంచందా రూ 10-0-0
అర్ధ సంవత్సరానికి రూ 5-0-0
విడి ప్రతి 0-3-0

జమీన్‌రైతు

విలంబి, చైత్ర బహుళ అమావాస్య
28 చైత్రం 1880. (18—4—1958)

## పరీక్షా సమయము

కాంగ్రెస్‌సంస్థకు యిది పరీక్షా సమయం. కాంగ్రెస్‌కేగాదు, దేశానికిగూడా క్లిష్ట సమయమే.

ప్రధాని నెహ్రూ రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో, ఘటనాఘటన సమర్థుడు, అత్యంత పలుకుబడిగల వ్యక్తిగా పేర్గాంచిన మాజీ మంత్రి చంద్రభానుగుప్తగారు రెండవ పర్యాయం వుప ఎన్నికలలోకూడా ఒక ప్రజాసోషలిస్టు మహిళతో ఓడిపోయారు. ఇది ఆరాష్ట్రానికి సంబంధించిన స్థానిక విషయంగాదు. కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు యావద్భారతసమస్య.

ఈ పరాజయానికి కారణాలేమైనా కావచ్చు. కాని కాంగ్రెస్ క్రమంగా ప్రజలకు దూరమౌతున్నదనే విషయం యీ ఎన్నిక ఫలితం ఘోషిస్తున్నది. అందువల్లనే యిది నాయకులను ఆందోళన పరచింది. కాంగ్రెస్ పునరుజ్జీవనానికి వారు తీవ్రంగా ఆలోచనలు సాగిస్తున్నారు.

ఈ కాంగ్రెస్ బలహీనత ఒక్క ఉత్తర ప్రదేశ్‌కే పరిమితం కాలేదు. అన్ని రాష్ట్రాల స్థితి యీవిధంగానే వున్నది. అందువల్లనే ప్రధాని నెహ్రూలో ఏనాడూలేని నిరుత్సాహం ఇప్పుడు కనిపిస్తున్నది. ఇతర నాయకులలోగూడా అలాంటినిస్పృహే గోచరిస్తున్నది. కాని సంస్థ దుస్థితిపట్ల అగ్రనాయకులలో వున్న యీ ఆవేదన రాష్ట్రాల స్థాయిలో గోచరించదు, ఇచ్చట యథాప్రకారం సంస్థ విఘాతకరచర్యలు కొనసాగుతూనే వున్నవి.

కాంగ్రెస్‌లోనియీబలహీనత,కమ్యూనిస్టులలో వుత్సాహాన్ని రేకెత్తిస్తున్నది. అమృతసర్‌లో యీ వాతావరణం స్పష్టంగా కనపించింది. జాతీయ సంస్థ అయిన కాంగ్రెస్ అంతర్విభేదాలకు లోనై బలహీనం కావడం, కమ్యూనిస్టులు విజృంభించడం— ప్రజాస్వామ్యవాదులైన యితర పార్టీలవారిని కలవరపరుస్తున్నది. నెహ్రూకు చికాకు కల్గించే పరిస్థితులు కల్గించవద్దని అశోకమెహతా విజ్ఞప్తిచేశారు. పార్లమెంటులోని కమ్యూనిస్టేతర ప్రజాస్వామ్యసోషలిస్టుపార్టీలవారు సంఘటిత పడుతున్నారు. రాజకీయాలు వదలి, తన జీవితాన్ని కేవలం భూదానోద్యమానికి అంకితంచేసిన జయప్రకాష్ నారాయణ, తన ప్రతిజ్ఞను భంగపరచుకొనిగూడా, ప్రజా సోషలిస్టు పార్టీని కాంగ్రెస్‌లో విలీనమై ప్రజాస్వామ్యాన్ని కాపాడమని సలహాయిస్తున్నారు.

జయప్రకాష్‌నారాయణ ప్రకటన మంచి సమయంలో వచ్చింది. రానున్న ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించుటద్వారా ప్రజాస్వామ్య వాదులలో ఆలోచనను రేకెత్తించి వారు దేశానికి మహోపకారంచేశారు. పార్టీల కృత్రిమ హద్దులకు అతీతమైన ప్రజాస్వామ్య పరిరక్షణలో నిజమైన నాయకుడుగా శ్రీ జయప్రకాష్ రుజువుపరుచుకున్నారు. ఆదర్శవంతమైన సూచనచేసిన జయప్రకాష్, సోషలిస్టు ఆశయాలుగల అన్ని ప్రజాస్వామ్య పార్టీలను సంఘటితపరచి, కాంగ్రెస్‌కు సన్నిహితంచేసి, ప్రజాస్వామ్యానికి కలుగనున్న ముప్పును నివారించవలసి వున్నది. ఈ సమయంలో నాయకత్వనిర్వహణకు జయప్రకాష్‌కు మించి అర్హతగల వ్యక్తి వేరొకరు మనదేశంలో లేరు.

ఇంతమంది కాంగ్రెసేతర నాయకులు సైతం యింత ఆందోళనను వ్యక్తంచేస్తుంటే, రాష్ట్ర నాయకుల మనస్తత్వాలలో వెతికినా యీ బాధ కన్పించదు. వారిధోరణిలో ఏమాత్రం మార్పులేదు. ఆంధ్రలో ధేబర్ ఆగమన సందర్భంలో వారి కండ్లఎదుటనే సంజీవరెడ్డిగారు చెన్నారెడ్డిగారితో సాగించిన సంప్రతింపులు విఫలంగావడం; ఏనాడూ ప్రజలతో సంబంధంలేని పిడతల రంగారెడ్డిగారిని రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా పెట్టనుండడం రాష్ట్రాలలో నాయకుల పాతముఠా తత్వాలకు ప్రత్యక్ష నిదర్శనం.

కాంగ్రెస్‌లో పూర్తిగా ప్రక్షాళనజరుగవలసి వున్నది. కార్యార్థంకాంగ్రెస్‌లో చేరినవారిని, సంస్థపట్ల భక్తి విశ్వాసాలు లేనివారిని, కేవలం ఎన్నికలే తమకార్యక్రమంగా భావించేవారిని నిర్దాక్షిణ్యంగా, నిర్మొగమాటంగా ఏరి పారవేయవలసివున్నది. వ్యక్తిగత అసంతృప్తులతో సంస్థకు దూరమైన కాంగ్రెస్ పెద్దలను ఆహ్వానించి గౌరవించవలెను. ఈ కార్యక్రమాన్నంతా నిర్వహించుటకు ధేబర్‌లాంటి మృదుస్వభావిచాలడు. సర్దారు పటేల్ వలె శాసించే నాయకుడు కావాలి. ఇదంతా తక్షణం జరుగనిచో దేశానికి పెద్దప్రమాదమున్నది.

పార్టీకి దూరమైన కాంగ్రెస్ కురువృద్ధులు, ప్రజాసోషలిస్టులు వగైరా ప్రజాస్వామ్య పార్టీలవారు దీర్ఘంగా ఆలోచించి, స్వల్ప విభేదాలను విస్మరించి, మాతృసంస్థలో సంలీనమై, దానిని శక్తివంతంచేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసి వున్నది. చైనాలో అరుణతార అవిర్భావానికి యీనాడు స్థావరమైనట్లు, కేరళ ఢిల్లీకి దారితీయుటకు వీలులేదు.

# వార్తలు - వ్యాఖ్యలు

## ప్రధాని వివరణ

సహకార వ్యవసాయాన్నిగూర్చి ప్రధాని నెహ్రూ యిన్నాళ్లకు సరైన వివరణిచ్చారు. ఢిల్లీ సభలో మాట్లాడుతూ వ్యక్తిస్వామ్యానికి భంగం లేకుండా సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే తన వుద్దేశ్యమన్నారు. నిర్బంధంలేని, రైతుహక్కును వమ్ముచేయని సహకార వ్యవసాయంపట్ల ఎవరికి ఆక్షేపణ వుండవలసిన అవసరంలేదు. కాని వ్యవసాయ రంగం ఒడిదుడుకులకు గురిగాకుండుటకు, వుత్పత్తి దెబ్బతినకుండుటకుగాని కారణం, భూమిపై రైతుకు హక్కువుండడమేగాదు, వృత్తిమీద అతనికి స్వేచ్ఛవుండడంగూడా ఒక ప్రధాన కారణమే. అలాంటప్పుడు కొన్ని నిబంధనలకు, పరిమితులకు లోబడి పనిచేయడం—స్వచ్ఛందంగా నైనాసరే—తరతరాలుగా అనుశ్రుతంగా వస్తున్న అతని మానసిక ప్రవృత్తికి విరుద్ధంగా వుంటుంది; ఆవిధంగా అతను పనిచేయలేడు. వుమ్మడివ్యవసాయం మన దేశపరిస్థితులకు సరిపడదు. వుత్పత్తి కుంటుపడుతుంది. వ్యవసాయ పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుంటుంది. అందువల్ల కేవలం సిద్ధాంతరీత్యా దీనిపై పట్టుదల వహించడంకంటే, అధికోత్పత్తికి దోహదకరంగా రైతును యితర విధాల ప్రోత్సహించడం అవసరం. కొన్ని యూరప్ దేశాలలోవలె సర్వీస్ కో-ఆపరేటివ్స్‌ను పెట్టి ఆధునిక వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి; తన వుత్పత్తి పదార్థములను భద్రపరచుకొనుటకు వసతిచూపి; అవసర ఋణసౌకర్యం కల్గించి రైతును ప్రోత్సహిస్తే, వుత్పత్తి హెచ్చుతుంది. ఆచరణ సాధ్యంగాని సహకార వ్యవసాయంతోపాటు, ఈ సూచననుగూడా ప్రయోగాత్మకంగా అమలుపరచి, రెంటి ఫలితాలు పరీక్షించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

## కల్లోలపు కలకత్తా

బంగాళరాష్ట్రం — అది తూర్పు గాని, పశ్చిమంగాని; అది పాకిస్థానిదిగాని, భారతదేశానిదిగాని — ఎప్పుడూ ఏదోఒక కల్లోలానికి గురియై వుండడమే దాని జాతకంగా వున్నట్లుంది. కాంగ్రెస్ వ్యతిరేకవర్గాల ఆటలు సాగుటకు కలకత్తానగరం కేంద్రంగా వుంటున్నది. ఏదోఒక తిరుగుబాటో, సమ్మెయో, అశాంతో లేని నిముషం కలకత్తాలో కనుపించదు. సిద్ధార్థశంకరరేలాంటి కాంగ్రెస్ మంత్రులకుగూడా యీ ప్రతిపక్షాల జాడ్యం సోకడం తప్పలేదంటే, ఆ వాతావరణం అంతేనేమోననిపిస్తుంది. గత సంవత్సరం కలకత్తా హాస్పిటల్సులోని డాక్టర్లంతా సమ్మెచేశారు. ఇప్పుడు యీ హాస్పిటల్సులోని చిన్న వుద్యోగులు సహాయనిరాకరణం చేస్తున్నారు. రోగాలకు చికిత్సచేయవలసిన డాక్టర్లకు, రోగుల ఆహార పానీయాల విషయం చూచుటకు వంటగదులలో పరిపోతున్నదట. స్వాతంత్ర్యంరావడమే నేరంగా వున్నట్లున్నది. లేకుంటే ఏమిటి యీ సహాయ నిరాకరణాలు? దేశాభివృద్ధికర చర్యలు? బి.సి. రాయ్‌లాంటి చలిదీక్షవ్యక్తి, కాబట్టి సరిపోతున్నదిగాని, ముఖ్యమంత్రి మరొకరైతే వుద్యోగులకాళ్లు పట్టుకొని పోవలసిందే! ప్రతిపక్షాల ఆటలు సాగుటకు బొమ్మలుగా వుపయోగపడుతున్న లక్షలాది కాందిశీకులలో శాంతి ఏర్పడితే, కలకత్తాలోగూడా శాంతి ఏర్పడుతుందేమో?

## పచ్చి మోసం

కమ్యూనిస్టులు చేసే పగటివేషాలకు లెక్కలేదు. సిద్ధాంతరీత్యా, ఆచరణరీత్యా ప్రజలను ఆకర్షించడంకంటే, ప్రజల బలహీనతలు ఆధారంగా వారిని ఆకట్టుకోవడం కమ్యూనిస్టులకు వెన్నతోపెట్టిన విద్యగా వుంటుంది. అమృతసర్ కమ్యూనిస్టుమహాసభ వుత్సవంలో ఒకప్రక్క కాంగ్రెసు నాశనంకావాలంటూ, మరొకవంక "బ్రహ్మావర్ధిల్లాలి" అని అరచారట. కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ టీ దుకాణానికిపోయి అందరితోపాటు టీసేవించి బిల్లు చెల్లించి పోయాడట. ఇలాంటి చేష్టలు కమ్యూనిస్టులకు పరిపాటైపోయింది. ఇలాంటి వాటివల్ల ప్రజలను ఆకర్షించవచ్చునని, ఆబలముతో తమ రాజకీయ నిరంకుశత్వాన్ని సాధించవచ్చునని వారి ఆలోచన. తమను సమర్థులను చేసే కమ్యూనిస్టుల యీ పగటి వేషాలను ప్రజలు గమనించడ మవసరం.

## కౌన్సిల్ ఎన్నికలు

ఆంధ్ర లెజిస్లేటివు కౌన్సిల్‌కు జరుగబోయే ఎన్నికలలో ఉపాధ్యాయ,పట్టభద్రుల స్థానాలకు పార్టీఅభ్యర్థులను నిలపకుండుటకు ఆంధ్ర కాంగ్రెస్ సంఘం నిర్ణయించడం సముచితంగా వున్నది. దీనివల్ల అర్హతగలవారు ఎన్నికగుటకు అవకాశం కలుగుతుంది. అట్లనే స్థానిక సంస్థల స్థానాలకుగూడా పార్టీ అభ్యర్థులను నిల్పకుండడం అవసరం. గతంలో పెక్కు మునిసిపాలిటీలలో కాంగ్రెసు తనఅభ్యర్థులను నిల్పలేదు. కాంగ్రెసువాదులు స్వతంత్రంగా ఎన్నికయ్యారు. దీనివల్ల కాంగ్రెసుపరువు ఎంతో కాపాడబడింది. అట్లనే పంచాయతీలలో గూడా కాంగ్రెసు పోటీచేయలేదు. అలాంటప్పుడు స్థానికసంస్థల స్థానాలనుగూడా స్వతంత్రంగా వదలి, యెన్నికల అనంతరం కాంగ్రెసులో చేరగోరువారిని చేర్చుకోవడం ఉత్తమంగా వుంటుంది. దీనివల్ల పార్టీ అంతరంగిక సంక్షోభానికి గురికావడం తప్పిపోగలదు.

## మాజీ గవర్నర్లు

మాజీగవర్నర్లు వారివారి వృత్తులలో ప్రవేశించడాన్ని నిషేధిస్తూ ఒక సభ్యుడు తెచ్చిన బిల్లును పార్లమెంటు నిరాకరించింది. గవర్నరు పదవి పెన్షనులేనిది. అయిదేళ్ల అనంతరం, ఆరోగ్యంగా వుత్సాహకరంగా వున్న వ్యక్తిని గోళ్లుగిల్లుకుంటూ కూర్చోమనడం సబబుగాదు. అంతేగాక తన అంతస్థుకు తగినవిధంగా జీవన భృతి సంపాదించుకోవలసిన అవసరమున్న వారికి యిది అపకారం కాగలదు. అయితే ఒకరాష్ట్ర రాజ్యాంగ పెద్దగా పనిచేసినవ్యక్తి తర్వాతగూడా ఆ గౌరవాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అతనిమీద వుంటుంది. అది స్వచ్ఛందంగా జరుగవలసిందేగాని, నిర్బంధానికి తావులేదు. గవర్నరుగా వుద్యోగవిరమణ చేసిన త్రివేదీలాంటి వ్యక్తులు ప్రభుత్వం ద్వారానే మరొకవిధముగా దేశానికుపకరిస్తున్నారు. డాక్టరు పట్టాభి లాంటివారు అవసరసలహాలతో దేశానికి సేవచేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం పదవీవిరమణచేసిన గవర్నర్లపై నిషేధాలు పెట్టడం సమంజసంగా వుండదు. కాని రాష్ట్రా విచారణలాంటివాటిలో మున్షీలాంటి పెద్దల ధోరణి వారిమీద వున్న గౌరవాన్ని సడలింపజేసింది.

## అరుణా అసఫాలి

ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమ్యూనిస్టులతో కాంగ్రెసు చేతులుకలపడం, ఆ జాతీయమహాసంస్థ అంతస్తును దిగజార్చివేస్తున్నది. కాంగ్రెసు—కమ్యూనిస్టు—స్వతంత్రుల బలముతో శ్రీమతి అరుణా అసఫాలి మేయర్‌గా ఎన్నికయ్యారు. శ్రీమతి అరుణ గొప్ప దేశభక్తురాలు, త్యాగమూర్తి, వీరవనిత, ఆదర్శమహిళ. ఒకప్పుడు కాంగ్రెసువాది, కాని క్రమంగా కమ్యూనిస్టుపార్టీలో ప్రవేశించి తన రాజకీయ అచంచలత్వంతో మహోన్నత భవిష్యత్తును పోగొట్టుకున్న దురదృష్టవంతురాలు. ప్రస్తుతం ఆమె స్వతంత్రురాలు; కాని కమ్యూనిస్టు పార్టీపట్ల ఆమెకు అభిమానాలు తగ్గాయా లేదా అనేదానికి, భారత సేవక్ సమాజ్‌లో ఆమె పనిచేయడమే గీటురాయి కాదు. ఏమైనా అన్నిజాతులు, అన్నిమతాలు, అన్నిరాజకీయవాద తెగల అభిరుచులకు స్వాగత సత్కారాలు జరుగవలసిన భారతరాజధాని నగర మేయర్‌గా మత ప్రాధాన్యతగల పార్టీఅభ్యర్థి వుండడంకంటే, అరుణలాంటి మతాతీత అభ్యుదయ రాజకీయ దృక్పథంగల వ్యక్తి ఆ పదవి నలంకరించడమే అన్నివిధాల మంచిది.

## సమ్మె నివారణ

ఆర్థికమంత్రిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఎట్టయితేనేం ప్రభుత్వోద్యోగుల లాంఛనప్రాయమైన శాంతియుతమైన సమ్మెను నివా

—తరవ 12.వ పేజీలో

★ ★ ★ శ్రీ అశోకమెహతా పర్యటనానుభవాలు

# తీవ్రరాజకీయ సంక్షోభంలో వున్న కేరళ

- ఉన్నతాధికారవర్గాలలో అవినీతి—
- త్రివేంద్రం బియ్యంవ్యాపారం, త్రిచూరు పుస్తకాల కొనుగోలు, తెల్లిచ్చేరి ట్రస్టుపత్రంలో అభియోగాలు
- కమ్యూనిస్టుల జోక్యంతో హాస్పిటల్సులో కొందరు రోగులకు స్థానములేదు; కొందరికి మధ్యలోనే వుద్వాసన
- మేజస్ట్రేటుమీదగూడా కమ్యూనిస్టుల ఒత్తిడి
- ఇక శాంతిభద్రతల విషయం సరేసరి!— నోరువిప్పితే తమస్థితి ఏమౌతుందోనని సర్వత్రాభయం

కేరళభూమి అనిన్నా, కేరళ ప్రజలన్నా నాకెంతో వ్యామోహం. గడచిన రెండు దశాబ్దాలుగా నేను పలుమార్లు కేరళకు వెళ్లివస్తుండేవాణ్ణి, ఇటీవల ఆ రాష్ట్రంలో పదిరోజులు పర్యటించాను. ఈసారి పర్యటన, బహుశా నా ప్రథమ సందర్శనంతప్ప మరే పర్యటన మనస్సున నాటలేదు.

ఆసేతు ఆకర్షణలు, ప్రత్యేక లక్షణములు గలది కేరళభూమి. కాని కేరళ అందచందాలను గురించికాని, ప్రజల సుగుణాలను— అంటే విశేషంగా ప్రబలిన విద్య, సాంఘిక స్వేచ్ఛావాతావరణం, పరిశుభ్రత, దారిద్ర్యం మధ్య సమభావమును గురించి నేను వివరించదలచలేదు. కాని యువకుల వుత్సాహం, పలుకుబడి యీసారి సర్వత్రా కనుపించింది. కాని యువకులు చింతాక్రాంతులు, ఆలోచనా నిమగ్నులై వున్నారు; సమైక్యం కావాలని వాంఛిస్తున్నారు.

కొత్త రాష్ట్రం యింకను పూర్తిగా విలీనీకరణం కాలేదు. ప్రస్తుతం మూడు జిల్లాలుగా విభజింపబడివున్న మలబారు దిగటార్చబడిన దశీభావమున్నది. మద్రాసు వుద్యోగాలమీద వారికింకా భ్రాంతివుంది. మాంగళూరులో కూడ అలాంటి భ్రమనివారణము నే కనుగొన్నాను. భారతదేశంలో కేరళీయులు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను, సంస్థలలోను సమర్థతను అభ్యసింపగా, కేరళలో యీ సుగుణాలు కొరవడడం ఆశ్చర్యకరం.

నేడు కేరళ, కమ్యూనిస్టు రాజ్యం కావడం అత్యంత చోద్యమైనవిషయం. గత తొమ్మిదిమాసాల పాలనలో సమర్థత, పక్షపాతరాహిత్యమును నెరపడంలోను, అవినీతిని తొలగించుటలోను కమ్యూనిస్టు ప్రభుత్వం క్రొత్త ప్రమాణాలను ప్రవేశపెట్టింది.

పురాతనంగా విదేశీయులతో ప్రత్యక్షంగా సంబంధాలు కలిగియుండడం కేరళ అదృష్టం. కేరళతోనే క్రైస్తవమతం మొట్టమొదట సంబంధాలేర్పరచుకున్నది. ఇక్కడ [illegible] చర్చి చరిత్రప్రసిద్ధమైనది. పురాతన మశీదులనుబట్టిచూస్తే, ఇస్లాముమతంకూడ కేరళలోనే మొదటకాలిడినది. ఐరోపీయను రాజ్యములు మలబారులోనే మొదట ప్రవేశించాయి. ఈ శక్తుల ప్రభావములన్నీ కేరళ జీవనములో చొచ్చుకొనిపోయి, అన్యదేశపు వాతావరణమునకు ప్రజలు అలవాటుబడిపోయారు.

ఓట్లద్వారా కేరళలో కమ్యూనిజం అధికారానికి వచ్చింది. ప్రపంచములో కమ్యూనిజానికి ఇట్టిదే ప్రథమ విజయమనవలెను.

పాత ప్రాబల్యముల చరిత్రనే కమ్యూనిజం పునరావృతంచేసి, సామాజిక జీవనంలోకి ప్రజల విశ్వాసాల్లోకి చొచ్చుకపోనున్నదా? అనే ప్రశ్న పుడుతున్నది.

తొమ్మిది మాసాల అనుభవంచూస్తే, ఖచ్చితంగా "కాదు" అనే సమాధానం వస్తున్నది. కమ్యూనిస్టు ప్రభుత్వం వునికి పదిలంగా లేదు. నూటికి 35 మంది ఓటరులవల్ల బలంతో అధికారాన్ని సంపాదించింది. కాని ఆటుపిమ్మట, పూర్వమున్న ప్రజాభిమానాన్ని కోల్పోతూ వస్తున్నది.

కమ్యూనిస్టులు ఎంతటి సంకటస్థితికి దిగజారినది పాతపోలీసు రిపోర్టు వెల్లడిచేస్తున్నది. అందులో క్రైస్తవులు జరిపిన ఒక దుర్మార్గమువల్ల దేవాలయం అపవిత్రం గావించబడినట్లు చెప్పబడివుంది. సాంఘిక కల్లోలాలను తమ స్వార్థాని కుపయోగించుకుంటూ, ప్రజల దృష్టిని మరలింప చేయాలని ప్రభుత్వం ఆశిస్తున్నది.



స్టాలిన్‌ను "రాక్షసుడు, ఖూనీకోరు" అన్న శ్రీ కృశ్చేవ్‌వర్గమే, స్టాలిన్ క్రూరవిధానాలలో ప్రధానమైన ఏరిపారవేతను అనుసరిస్తున్నారు. పై చిత్రంలో స్టాలిన్ శవవాహకులైన ఐదుగురు సోవియట్ అగ్రనాయకులలో లార్వెంటిబెరియా (×–1) 1953 సంవత్సరాంతంలో వురితీయబడ్డాడు. జార్జి మాలెంకోవ్ (×–2). వి. యం. మాలటోవ్ (×–3), లాజర్ కగనోవిచ్ (×–4) పార్టీద్రోహులుగా 1957 జులైలో పదభ్రష్టులు గావించబడ్డారు. స్టాలిన్ కుమారుడు జనరల్ వాసిలిస్టాలిన్ (×–5) పోబడి యింతవరకూ అంతులేదు.

## కేరళ పరిస్థితిపై స్వతంత్ర పరిశీలనకు అంగీకరిస్తారా?

ఉన్నతాధికార వర్గాలలో, అవినీతిని గురించే ఎక్కువగా వినబడుతున్నది. త్రివేంద్రములో బియ్యం వ్యాపారాన్నిగురించి అయితే, త్రిచూరులో పుస్తకాల కొనుగోలును గురించి, తెల్లిచ్చేరిలో ట్రస్టుపత్రమును గురించి, చెప్పుకొంటున్నారు. ఈ అభియోగాల నిజానిజాలను తేల్చడం అంత సులభంగాదు. త్రివేంద్రంలో ఒక ముఖ్యమైన బస్సురవాణా వ్యాపారిని, తమతో ఏకీభవించకపోతే, అతని ఏజన్సీని నష్టాలపాల్జేస్తామని కమ్యూనిస్టులు బెదిరించారు.

### నిత్యపరిపాలనలో జోక్యం

పరిపాలనలో ఆశ్రిత పక్షపాతం, జోక్యం నిత్యనైమిత్తికంగా వుంటున్నవి. ఒక స్థానిక కమ్యూనిస్టునాయకుడు కోర్కెపై, పార్టీ కారణాలతో, రోగులకు ఆసుపత్రిలో ప్రవేశం కలిగించబడలేదనీ, కొందరు రోగులు వ్యాధి నయంకాకముందే ఆసుపత్రినుండి వెడలగొట్టబడ్డారనే సంఘటనలను కొన్నింటిని గురించి నాకు చెప్పారు. ట్రేడ్‌యూనియన్ రంగంలో కమ్యూనిస్టేతర సంఘం ఏ యజమానితోనైనా ఒప్పందం కుదుర్చుకుంటే, అది ప్రభుత్వశాఖ అయినప్పటికీగూడ, పోటీ కమ్యూనిస్టుసంఘం కాని లేక కనీసం ఒకవర్గం ఏర్పడి అది క్రొత్తగా వత్తిడిచేసి, దానికి ప్రతిష్ఠ చేకూరువరకు, ఆ ఒప్పందము అమలుజరుపబడడం లేదు. ఒక ఫ్యాక్టరీలో, దాని యజమాని కారును, తీర్పును వుపయోగించుకొన్నందుకు, ఆ యూనియన్ పెత్తనాన్ని కమ్యూనిస్టులు కోల్పోయారనే విషయం గమనించదగివుంది.

ఒక సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు కారాగారవాస శిక్షననుభవించి వచ్చిన నా మిత్రులు కొందరు, జైళ్లలో మొండిఘటాలను తమపైపు త్రిప్పుకోడానికి కమ్యూనిస్టులు తీవ్రప్రయత్నం చేస్తున్నారనీ, జైళ్ల కొట్లాటలు పొలిట్‌బ్యూరో ఆదేశాల ప్రకారం జరుగుతుంటాయని నాతో చెప్పారు.

సెల్లుకోర్టులు కల్పనలు కానేకావు. గ్రామీణప్రాంతంలో తమ అధికారాన్ని నిలదొక్కుకోడానికి కమ్యూనిస్టులు నిర్విరామముగా పనిచేస్తున్నారు. రిట్‌లు, సమ్మనులు జారీచేయబడుతున్నవి. నాకు తెలిసిన ఒక సందర్భంలో, తమ కనుకూలంగా తీర్పు చేయమని కమ్యూనిస్టులు మాజిస్ట్రేటుకు సలహాయిచ్చారు.

ఇక శాంతిభద్రతల విషయం గర్హనీయంగా వుంది. కొట్లాటలు, ఖూనీలసంఖ్య పెరిగిపోతూనే వుంది. అసలు కమ్యూనిస్టు సిద్ధాంతం, పెదసరిగాళ్లపుచ్చులు పగలగొట్టడంగా వున్న

—[illegible] 10.వ పేజీలో

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్‌పౌడర్ & స్నో



గగన కుసుమము వంటి ఈ అపూర్వ సౌందర్య సాధనములు విజయా కెమికల్స్‌వారి శాస్త్రీయ పరిశోధనా ఫలితముగా లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్‌వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. నిత్యము వుపయోగించుటవల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఉపయోగించిన అతిస్వల్పకాలంలోనే వీటి గుణములు మీరు గమనించగలరు.

నేడే వుపయోగించుడు

విజయా కెమికల్స్-మద్రాసు

స్టాకిస్టులు:- రామా ఏజన్సీస్ — నెల్లూరు.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

-చింతలూరు.

ఆలమూరు పోస్టు తూర్పు గోదావరి జిల్లా.

ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

ఆంధ్రప్రదేశమందంతటను బాండీలు ఏజన్సీలు గలవు.

బ్రాంచి: ట్రంకురోడ్ నెల్లూరు.

# నెల్లూరు వుత్తరాలు

విమర్శకుడు

## పంచాయితీ ఎన్నిక

[illegible]

## పెండ్లికట్నం రూ 100

[illegible]

—నెల్లూరు వెంకట్రామానాయుడు.

## రాఘవయ్యగారి కృషి

గత వర్షాయుధం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ నెల్లూరు వచ్చినప్పుడు ఆంధ్ర దేశంలోని యాదవుల స్థితిగతుల విషయమై ప్రస్తావించగా, ధేబర్ గారు 20 లక్షల రూపాయల ఇప్పించుటకు ప్రయత్నించి, ప్రభుత్వం ఆమోదించినట్లుగూడా ధేబర్ గారు రాఘవయ్యగారికి 1-వ తేదీ వ్రాసిన జాబువల్ల తెలుస్తున్నది.

[illegible]

## భూదానానికి మంచి మాగాణి భూమి

[illegible]

## 20-వ తేదీనగూడా సభ్యత్వ రుసుం చెల్లించవచ్చు

[illegible]

## గోపాలరెడ్డిగారి శాఖలు

[illegible]

## రాష్ట్రపతి నెల్లూరుకు వస్తారు

[illegible]

## రెండు తెలుగుచిత్రాలకు రాష్ట్రపతి యోగ్యతాపత్రాలు

### మన 'భాగ్యరేఖ' ఒకటి

మన పొన్నలూరు సోదరుల ప్రథమచిత్రం 'భాగ్యరేఖ' వుత్తమచిత్రంగా గుర్తించబడి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారిచే యోగ్యతాపత్రం లభించింది. ప్రథమ ప్రయత్నంలోనే యీవిధ్యార్హత నొందినందుకు పొన్నలూరు సోదరులను, దర్శకుడు శ్రీ బి. యన్. రెడ్డిగారిని అభినందిస్తున్నాము.

రాష్ట్రపతి యోగ్యతాపత్రాన్ని పొందిన రెండవ తెలుగుచిత్రం 'తోడికోడళ్లు'. ఈ బహుమతికి యీ చిత్రం ఎంతో తగియున్నది.

[illegible]

## అమలూరు కోటారెడ్డి దానపత్రం

[illegible]

## సంస్కృత కళాశాల

[illegible]

## లారీప్రమాదం

### 9 ఏండ్ల బాలిక మరణం

[illegible]

## గూడూరు కోర్టులో రు. 500 దుర్వినియోగం

[illegible]

## కలరా - మశూచి

[illegible]

## పోలీసు ఐ. జి. రాక

[illegible]

## పిడుగుపడి ఒకని మరణం: 40 పశువుల బలి

[illegible]

## ప్లానింగ్‌కమిటీ సమావేశం

[illegible]

## కంచెవుల్లరి వసూలు ప్రభుత్వ ఆర్డరు

[illegible]

## ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

[illegible]

## రేబాల సుందరరామరెడ్డి మునిసిపల్ హైస్కూలు

[illegible]

## శ్రీ రంగనాధస్వామి పుష్పపల్లకి ఉత్సవం

[illegible]

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| పాతమొలగొలుకులు పుట్టి 1.కి | | 315.0.0 |
| క్రొత్తవి | ,, | 300.0.0 |
| పాత జి. బి. | ,, | 310.0.0 |
| క్రొత్త జి. బి. | ,, | 300.0.0 |
| పాతబియ్యం | 68 సేర్లకు | 44.0.0 |

## భూసంస్కరణలు: ప్రధాని అభిప్రాయాలు

### శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి వివరణ

[illegible]


# నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్

[illegible]

— నెల్లూరు —

బస్సులు - లారీలు - తదితర యంత్ర సామగ్రిమీద హైర్‌పర్చేజ్ పద్ధతిపైన డబ్బు ఇవ్వబడును.

# నెల్లూరు వార్తలు

## కౌన్సిల్ ఓట్లు

త్వరలో జరుగబోవు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించి, ఓటర్లుగా చేరదలచిన నెల్లూరుజిల్లాకు సంబంధించిన గ్రాడ్యుయేట్సు, ఉపాధ్యాయులు, తమ అర్హతా పత్రములతో ఒక రూపాయి నాన్‌జుడిషియల్ స్టాంపు మీద అర్జీలను ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుగారైన కడపజిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుకు, ఎలక్షన్ కార్యక్రమం ప్రకటించేవరకు దరఖాస్తు పెట్టుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎలక్షన్ కార్యక్రమం ప్రకటించిన తర్వాత అయితే, రు. 5/-ల నాన్‌జుడిషియల్ స్టాంపుమీద, చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసరుకు దరఖాస్తు పెట్టుకోవలసి వుంటుందట.

## లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థానిక సంస్థల ఓట్లు

త్వరలో జరుగబోవు ఆంధ్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎలక్షనుకు స్థానిక సంస్థల స్థానానికి సంబంధించి, నెల్లూరుజిల్లాలో ఈ క్రింది స్థానిక సంస్థలు - నెల్లూరు-గూడూరు మున్సిపాలిటీలు; ప్రథమతరగతి పంచాయతీలు - ఆత్మకూరు, కందుకూరు, కనిగిరి, కావలి, అల్లూరు, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరిలున్ను, క్రొత్తగా చెన్నూరు, పొదిలి రెండవతరగతి పంచాయతీలున్ను చేరివున్నవి.

నెల్లూరుమున్సిపల్ కౌన్సిలర్లు 32 మంది, గూడూరు మున్సిపల్ కౌన్సిలర్లు 16 మంది, సూళ్లూరుపేట 12, నాయుడుపేట 10, వెంకటగిరి 16, చెన్నూరు 6, ఆత్మకూరు 9, బుచ్చిరెడ్డిపాలెం 10, కోవూరు 14, అల్లూరు 12, కావలి 15, కందుకూరు 14, కనిగిరి 12, పొదిలి 10 మంది పంచాయతీ సభ్యులు - మొత్తం 188 మంది నెల్లూరు జిల్లాలో స్థానిక సంస్థల తరఫున లెజిస్లేటివ్ కౌన్సిల్ ఓటర్లుగావున్నారని తెలుస్తున్నది.

## నర్సులకేంద్రం: ప్రభుత్వ సంజాయిషీ

నెల్లూరులో వుండిన నర్సుల శిక్షణ కేంద్రాన్ని ఏలూరుకు మార్చడాన్నిగూర్చి 7—2—58 తేది జమీన్‌రైతులో విమర్శించిన దానిపై, ఆంధ్రప్రభుత్వం ప్రజాసంబంధ శాఖాధికారి ఒక సమాధానం పంపారు. నర్సుల శిక్షణకు అవసరమైన సౌకర్యాలు నెల్లూరు పెద్దాస్పత్రిలో లేవని, మంత్రిసాముల శిక్షణకేంద్రానికి తగిన వసతులున్నవి కాబట్టి దానిని నెలకొల్పుతూ, దీనిని మార్చుటకు నిర్ణయించారని, ఈ విషయం శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారితో ముందుగా చర్చించబడిందని, మార్పుకు వారూ అంగీకరించారని తెలుపుతున్నారు.

## ప్రపంచ ఆరోగ్యదినం

నెల్లూరు పురపాలక సంఘంవారి యాజమాన్యాన యీ నెల 7 తేది 'ప్రపంచ ఆరోగ్యదినం' ఘనంగా జరిగింది. ఆనాటి ఉదయం పట్టణ ప్రసిద్ధులగుండా మునిసిపల్, హెల్త్‌ఆఫీసర్లు, ఆరోగ్య సూత్రాలు సూచించే అట్టలతో వూరేగింపు జరిపారు.

నాటి సాయంత్రం పురమందిరంలో కలెక్టరు శ్రీ మొహిబుల్లాగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ప్రపంచ ఆరోగ్య దినం ప్రాముఖ్యతను, ఆరోగ్య సూత్రాలను పాటించవలసిన ఆవశ్యకతనుగురించి శ్రీ మొహిబుల్లా, జిల్లాడాక్టరు డా. జె. డబ్లు. శామ్యూల్, క్షయాసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఏ. భావనారాయణ, జిల్లాహెల్తాఫీసరు డాక్టర్ యస్. దేశయ్య, వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జోగూరు వెంకటప్పయ్యగారలు చక్కగా వుపన్యసించారు.

మున్సిపల్ హెల్తాఫీసరు డాక్టర్ వి. విజయరాఘవులుగారు, ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ పంపిన సందేశమును సభలో చదివారు.

వ్యాధులు, వాటి నివారణోపాయముల గురించిన ఫిల్ములు ప్రదర్శింపబడినవి. కడపట నెల్లూరు ఫ్రెండ్సుయూనియన్ వారు "స్టేటస్టార్" అనే నాటకమును ప్రదర్శించి, సదస్యుల ప్రశంసల పొందారు.

## ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు కోర్టు రద్దు

ఈ నెల 1 తేది, నెల్లూరులో కంట్రోల్ కాలంనుండి వుంటుండిన అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజస్ట్రేటు కోర్టును ప్రభుత్వం రద్దుచేసింది. జిల్లామునసబులకే మేజస్ట్రేట్ అధికారాలను దఖలుపరచిన సందర్భంలో పై నిర్ణయం జరిగింది.

నెల్లూరు అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టుకు, నెల్లూరు, ఆత్మకూరు, కోవూరు, కావలి, ఉదయగిరి తాలూకాల ఫస్ట్‌క్లాస్ క్రిమినల్ జూరిస్‌డిక్షన్ వుండినది. కాని ఈకోర్టు రద్దుకావడంతో, నెల్లూరు ఆత్మకూరు తాలూకాల జూరిస్‌డిక్షన్ నెల్లూరు మున్సఫ్-మేజస్ట్రేటు కోర్టుకు బదలీ అయినది. కోవూరు, కావలి, ఉదయగిరి తాలూకాల జూరిస్‌డిక్షన్, కావలిలో అదనంగా క్రొత్తగా ఏర్పాటైన మున్సఫ్-మేజస్ట్రేట్ కోర్టుకు బదలీకాబడింది.

## న్యాయవాదుల ఆందోళన

కావలిలో సబ్‌కోర్టు ఏర్పాటై కోవూరు తాలూకా సివిల్ జూరిస్‌డిక్షన్ అంతా ఆ కోర్టుకు బదలీ అయినప్పటినుండి నెల్లూరు లాయర్లకు పైల్సు మృగ్యమై పని తక్కువైపోయింది. మూలిగే నక్కపై తాటికాయపడ్డట్టు, దానికి తోడుగా నెల్లూరులో అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రద్దయి కోవూరు తాలూకా క్రిమినల్ జూరిస్‌డిక్షన్ కూడ కావలికి తరలింపబడిన తర్వాత, నెల్లూరు న్యాయవాదులు నిరుద్యోగులయ్యే పరిస్థితి కల్గింది. నల్లకోట్లతో, కక్షిదార్లతో సందడిగావుండిన జిల్లాకోర్టు, ఖజానాఫీసు ఆవరణములు కళావిహీనమై పోయినవి.



రాష్ట్రపతి పోలీసుపతకాన్ని పొందిన సూళ్లూరుపేట సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. పి. నరసింహం

ఈ పరిణామాలవల్ల నెల్లూరు న్యాయవాదులలో ఆందోళన ప్రబలింది. ఈ నెల 4 తేది నెల్లూరు బార్ అసోసియేషన్ వారు శ్రీ కె. రామారావుగారి అధ్యక్షతన సమావేశమై, ప్రస్తుతం కావలి జిల్లా మున్సఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకున్న కోవూరుతాలూకా సివిల్, క్రిమినల్ కేసుల జూరిస్‌డిక్షనును నెల్లూరుకు బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సిఫార్సు చేయాలని నెల్లూరు జిల్లా సెషన్సుజడ్జిగారిని కోరుతూ తీర్మానించారు.

బార్ అసోసియేషన్ తీర్మానం సమ్మతమూ, సమంజసమైనదే. ఈ విషయంలో జిల్లా జడ్జిగారు శ్రద్ధ వహించవలసి వుంటుంది. ఆంధ్ర హైకోర్టువారు కూడ యీ అభ్యర్థనను సానుభూతితో పరిశీలించగలరని ఆశిస్తున్నాం.

## పోస్టల్ కార్మికుల సంఘ చతుర్థ వార్షికోత్సవం

నెల్లూరు డివిజన్ పోస్టుమెన్, 4.వ తరగతి ఉద్యోగుల చతుర్థ వార్షికోత్సవం, యీ నెల 6 తేదిన శ్రీ గండికోట వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన టౌన్‌హాలులో జరిగింది.

ఉదయం విషయ నిర్ణయసభలో కార్యదర్శి రిపోర్టుపై చర్చ పిమ్మట నూతన సంవత్సరమునకు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి (యం. పి.) గారు అధ్యక్షులుగాను; శ్రీయుతులు గండికోట వెంకటేశ్వర్లు, చివుకుల నరసింహం, మహమ్మద్ ఖాదర్‌హుస్సేన్ గారలు ఉపాధ్యక్షులుగను; శ్రీ యం. నారాయణస్వామి కార్యదర్శిగాను, యితర కార్యకర్తలు ఎన్నుకోబడిరి.

సాయంత్రం బహిరంగ సమావేశంలో ఆంధ్రా సర్కిల్ కార్యదర్శి శ్రీ యం. రామమూర్తి, శ్రీ చివుకుల నరసింహం, శ్రీ యం. మాధవరావుగారలు పర్యవసిస్తూ పోస్టల్ ఉద్యోగుల కోర్కెలను సమైక్యతతో సాధించుకోవాలని వుపన్యసించారు.

శ్రీ యం. నారాయణస్వామి వందన సమర్పణంతో, సంగీత కార్యక్రమంతో సభ ముగిసింది.

## పోస్టల్ ఉద్యోగుల మహాసభ

నెల్లూరు పోస్టల్ వుద్యోగుల సంఘ (క్లాస్ III) వార్షిక వార్షికోత్సవం 13 తేది హెడ్ పోస్టుమాస్టరు శ్రీ టి. సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ యం. ఏ. హాఫిజ్‌గారు మహాసభను ప్రారంభిస్తూ, వుద్యోగులకు అధికసౌకర్యాలు సమకూర్చుటకు పోస్టల్ శాఖ ప్రయత్నిస్తున్నదన్నారు. నెల్లూరుపోస్టల్ వుద్యోగుల సమష్టికృషిని ప్రశంసించారు. శ్రీ జి. గోపాలస్వామిగారు వుపన్యసించిన అనంతరం, కార్యదర్శి శ్రీ జి. కృష్ణయ్యగారు వార్షిక నివేదిక చదివారు. శ్రీ యస్. జయరామారావు గారి కృతజ్ఞతాంజలితో, చివరిపుణ్య నాటిక, నిర్మలకృష్ణ నృత్యప్రదర్శనములతో సభ సమాప్తమైంది. మారిన్ని సంవత్సరానికి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగ; వి. వెంకటాద్రినాయుడు ఎం.ఏ., జి. కృష్ణయ్య, కె. సుబ్రహ్మణ్యరెడ్డి బి.ఏ., గారలు వుపాధ్యక్షులుగ; ఎస్. జయరామారావు బి. ఏ. గారు కార్యదర్శిగ; ఎస్. బాలశంకర్ గారు డిప్యూటీసెక్రెటరీగా; ఎస్. యల్. నరసింహం బి.కాం., బి. వెంకటేశ్వర్లు గారలు సహాయ కార్యదర్శులుగ; జి. వెంకయ్య గారు కోశాధికారిగ; ఆర్. రామచంద్రయ్య బి.ఏ. గారు సహాయ కోశాధికారిగ; డి. మోహన్ నాయుడు గారు ఆర్గనైజింగ్ కార్యదర్శిగ; ఎస్. జయరామరావు, వెంకయ్య, పి. లక్ష్మీనరసు గారలు రాష్ట్రకౌన్సిలర్లుగా ఎన్నుకొబడ్డారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవములు

సాంప్రదాయ సిద్ధంగా సంగీత కార్యక్రమంతో ఆకర్షింపబడుచుండిన నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవములు, యీ సంవత్సరం, తంజావూరు జిల్లా మాయవరము నాగస్వర ప్రవీణుడు శ్రీ టి. పి. నాదరాజసుందరమ్ నాగస్వర కచ్చేరి, శ్రీ వేదవజ్ఝల వెంకటరమణ భాగవతారుగారి 'సీతాకల్యాణం' హరికథా కాలక్షేపం, శ్రీ యన్. పి. రాఘవపిళ్లై, శ్రీ ఏ. షణ్ముఖసుందరమ్‌గార్ల స్పెషల్ డోల్ల వాయిద్యమువంటి ప్రత్యేక ఆకర్షణలతో ఎంతో రాణించినవి.

శ్రీ నాదరాజసుందరమ్ నాగస్వరం స్పెషల్ డోల్లు వాయిద్య కచ్చేరి పరమానంద భరితమై 'శిశుర్వేత్తి, పశుర్వేత్తి వేత్తిగాన రసంఫణిః' అన్నట్లు నాదబ్రహ్మంలో లీనమై ప్రేక్షకులు ఆనంద నిమగ్నులైరి. శ్రీ నాగరాజసుందరమ్ ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ప్రప్రథమం. కాబట్టి ప్రేక్షకులు ఎగబడ్డారు. వీరికి రు. 750/-లు, స్పెషల్ డోల్ల వాయిద్యగాళ్లకు రు. 850/-లు యిచ్చి దేవాలయ నిర్వాహకులు సన్మానించిరి.

నెల్లూరులో చెప్పుకోదగిన నాగస్వర ప్రవీణులు సన్నగిల్లిపోయ్యారు. అయితే మస్తాన్ (దేవగాంధారి) నిరుత్సాహ పరచలేదు కొండె. బుచ్చిరెడ్డిపాలెంలో కూడా ఎంతో సాధనచేసిన విద్వాంసులుండేవారు. కాని ఆ పాలకులుకూడ శ్రద్ధచూపడం లేదు. మన మ్మంచు మన పెద్దలు తగిన ప్రోత్సాహమిస్తున్నారా.

ముందుకు రాతగిన మన యువకులనుకొని దక్షిణాదికి పంపి శిక్షణ యిప్పించడం ద్వారా క్రొత్తవారు తయారు. అందువల్ల భవిష్యత్తు అన్ని పెద్దదేవాలయాలు భరించవచ్చు. ఈ సూచనను మన పెద్దలు ఆలోచింతురుగాక యని కోరుతున్నాము.

# ★ పల్లెలు ★

## కొరివెర్లకు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల

శ్రీ అక్కలనేని రమణయ్యనాయుడు గారి కృషివల్ల సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన రేపు గ్రామంలో హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రారంభించుటకు ప్రభుత్వం ఉత్తరువు చేసింది. పాఠశాలకు కావలసిన పరికరములు కొనుటకుగూడా డబ్బు మంజూరుచేసింది. విద్యార్థులకు భోజనం తదితర సౌకర్యాలు గూడా కల్గించబడుతవట. ఈ పాఠశాల చుట్టూ పది వేల జనాభాకు ఎంతో వుపకరిస్తుంది. ప్రభుత్వానికి మా కృతజ్ఞత.

—గ్రామస్థుడు.

* * *

## రాపూరు విద్యుచ్ఛక్తి

గూడూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కనుపర్తి సిద్ధయ్యనాయుడుగారి అధ్యక్షతన, నెల్లూరు ప్రధమపౌరుడు శ్రీ ఆనం చెంచుసుబ్బారెడ్డిగారు 6 తేది సాయంకాలం విద్యుత్సరఫరానికి లాంఛనంగా ప్రారంభోత్సవం గావించారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఏటూరు వెంకటకృష్ణారెడ్డిగారు నాయుడు అను స్వాగతమిస్తూ రోడ్లు, మురికినీటి పారుదల వసతికల్పించుటకు 20 వేల రూపాయల అప్పు యివ్వవలసిందిగాను, రాపూరును జాతీయవిస్తరణ కార్యక్రమంక్రింద చేర్చవలసిందిగాను కోరారు. నిర్మాణశాఖ సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ ఓ. తిమ్మయ్యగారు విద్యుచ్ఛక్తి విస్తరణనుగూర్చి వివరించారు. విద్యుచ్ఛక్తిని సక్రమంగా వినియోగించుకొని, మరికొన్ని గ్రామాలకుగూడా విస్తరింపచేయాలన్నారు. సుబ్బారెడ్డిగారు మీాటనొక్కి దారిద్రతిమిరంలోవున్న రాపూరు పట్టణాన్ని కాంతివంతంజేస్తూ, యిందుకు శాసనసభ్యుడు శ్రీ వెంకటస్వామిరెడ్డిగారు ఎక్కువకృషిచేశారని, ప్రజాసహకారముంటే జాతీయవిస్తరణగూడా జరుగుతుందని అన్నారు.

విద్యుచ్ఛక్తి ఎట్లువున్నా, రాపూరుకు వైద్యసౌకర్యం తగినంతగాలేదు. వున్న జిల్లాబోర్డు ఆస్పత్రి అవసరాలను ఏమాత్రం తీర్చలేదు. ఆస్పత్రులను ప్రభుత్వంతీసుకొని, ప్రసూతి వసతిగా ప్రత్యేక సౌకర్యాలను ఏర్పరచవలసివున్నది. ఇందుకు శాసనసభ్యులకృషి అత్యంతవసరం.

—మా. వి.

* * *

## అన్ని తాలూకా కేంద్రాలకు విద్యుచ్ఛక్తి!

నెల్లూరు జిల్లాలోని 13 తాలూకా ముఖ్య పట్టణాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్గించడం మార్చి 31 తేదితో పూర్తి అయింది. దర్శి, పొదిలి, కందుకూరు, ఆత్మకూరు, రాపూరు, వుదయగిరి పట్టణాలకు మార్చిలో విద్యుత్సరఫరాం యివ్వబడింది. ఇందులో కందుకూరు, రాపూరులకు ప్రత్యేక లైన్లద్వారాను; తక్కిన వాటికి డీసెల్ సెట్లద్వారాను విద్యుచ్ఛక్తి యివ్వబడింది. ప్రత్యేక లైనుద్వారా యిచ్చిన వాటిని ఎంతైనా విస్తరింప జేయవచ్చుగాని, డీసెల్ యంత్రాల విద్యుచ్ఛక్తి చాల పరిమితం. వీటినిగూడా అభివృద్ధి పరచకుంటే ప్రజలకు వుపయోగంలేదు. పెద్ద తాలూకాలలో యిక్కడంటే, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ముఖ్యం. అందువల్ల యీ ప్రాంతాలలో సత్వరంగా అభివృద్ధి చేయవలసి వుంటుంది.

మార్చిలోపల తాలూకా కేంద్రాలన్నిటికి విద్యుచ్ఛక్తినివ్వడంలో నెల్లూరుజిల్లా విద్యుచ్ఛక్తి శాఖవారికృషి, సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ ఓ. తిమ్మయ్యగారిశ్రద్ధ ప్రశంసనీయం.

* * *

## సూళ్లూరుపేట వార్తలు

లోగడ తాసిల్దారిద్దరిపై తేబడిన ఆరోపణ వెనుక కమ్యూనిస్టుల హస్తం వున్నట్లున్నది. వరదబాధితులకు ప్రభుత్వం ముందుకువచ్చి అన్నివిధాల సత్వర సహాయం అందివ్వడం జూచి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాభిమానం పెరుగుతుందేమోనని, ప్రభుత్వంలో అవకతవకలు, లంచగొండితనం వున్నదని ప్రచారంచేయుటకు కాంగ్రెసు వారు పన్నిన పన్నాగంగా కనబడుతుంది. ఒక తాసిల్దారు మీద తాను చేసిన ఫిర్యాదులను, విచారణ సమయంలో, కాదలూరు కాపురస్థుడు చంద్రమౌళిరెడ్డిగారు వుపసంహరించుకున్నారు. అందువల్ల సుబ్బయ్యనాయుడిగారిమీద విచారణ ప్రసక్తే లేకుండాపోయింది. ఆచారిగారిమీద దక్షిణాది కమ్యూనిస్టు పరమానందయ్యగారు కోటపోలూరు, వాటంబేడు రైతులు, హరిజనులచేత ఫిర్యాదులు చేయించారు. వాటి విచారణకు 7 తేది, గూడూరు కమ్యూనిస్టులు సి.సి. సుబ్బయ్య, మోహన్‌రావుగారలు హాజరయ్యారు. వీరి ప్రోత్సాహంతో యిది జరిగినట్లు వీరు హాజరుకావడమే నిదర్శనం. స్థానిక కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ ప్రభుత్వంమీద యీ విధంగా కమ్యూనిస్టులు దుష్ప్రచారం చేయకుండా చూడడం అవసరం.

* * *

10 తేది ధర్మయ్యఅను 25 సంవత్సరముల కంసాలి యువకుడు యిచ్చటనుండి కొందూరుకు సైకిలులో పోతుండగా కొందూరువద్ద మద్రాసునుండి వస్తుండిన లారీ అతనిని గుద్దుకొని, నిలుపకుండా వెళ్లిపోయింది. సబ్ యిన్స్పెక్టరుగారు నాయుడుపేటకు ఫోను చేయడమే గాకుండా, తానుగూడా, ఆలారీని పట్టుకొనుటకు నాయుడుపేటవరకు పోయారుగాని, లారీ దొరకలేదు. ధర్మయ్యకు బలంగా గాయాలు తగిలి ప్రమాదస్థితిలో వున్నందువల్ల ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరు హాస్పిటలుకు పంపబడ్డాడు.

* * *

జిల్లా పంచాయితీ ఎన్నిక ప్రచారం యిరవైరోజులుగా వివాదంలేకుండా జరుగుతున్నది. తిరిగేవార్లకు విడుదలలేదు. రామచంద్రారెడ్డిగారి పక్షంగా నేవాటి వెంకటరెడ్డి, వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి వారి పన్నిహితులు; చంద్రశేఖరరెడ్డిగారికి మారం రెడ్డి పాండురంగారెడ్డి, మారంరెడ్డి మునుస్వామిరెడ్డి — వారి వర్గీయులు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలోగూడా యింతటి హడావిడి చూడలేదు.

* * *

వరదలవల్ల మాగాణి భూములలో పెట్టిన యిసుక మేటలు తీసివేయుటకు ప్రభుత్వమిచ్చిన బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు, ఎక్కువగా నష్టపడిన సూళ్లూరు — రైతులకు చెందలేదని వచ్చిన ఒక విమర్శనిమీద, స్థానిక వ్యవసాయ శాఖవారిని విచారించగా, బురదమడుగు, సెటిగిరిపాళెం, కసయులి గ్రామాలకు బుల్‌డోజర్లు పంపబడినవని; పెద్ద రైతులందరు కోటపోలూరు, సూళ్లూరు, సూళ్ళూరుపేట యీ మూడు గ్రామాలవారికి డీపాజిటు కట్టించుకొని పప్లయి చేయబడినవని, వారివారి స్థితినిగూర్చి తాసిల్దారువద్దనుండి సర్టిఫికేటు తెచ్చిన అనంతరమే వ్యవసాయశాఖవారిచే బుల్‌డోజర్లుగాని, ట్రాక్టర్లుగాని పంపబడుతున్నవని చెప్పారు. వీటిని రైతులకివ్వడం, ప్రభుత్వం నిర్దేశించిన విధానం ప్రకారమే జరుగుతున్నదనిగూడా చెప్పారు.

—యాగంటి రామలింగం

* * *

## అక్కంపేట పంచాయితీ

1362 ఫసలీనుండి 1366-వ ఫసలీవరకు మాపంచాయితీకి చెందవలసిన ల్యాండుసెస్సు ఎన్ని దఫాలువ్రాసినా యీనాటికీరాలేదు. యిక గ్రామాభివృద్ధికి మేము కృషిచేసే దేమిటి? జిల్లా కలెక్టరుగారు దీనిని గమనించి మాకు రావలసిన సెస్సులు యిప్పించవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—మునుకూరు నారప రెడ్డి

* * *

## ఆరిమానుపాడు మశూచి

ఈ గ్రామంలో మశూచి వ్యాపించివున్నదని, యీ విషయం ప్రభుత్వానికి తెల్పగా ఆరోగ్యశాఖవారువచ్చి టీకాలు వేశారని, కాని కొందరు వేయించుకోలేదని, గ్రామస్థులలోని అవిద్య దీనికి కారణమని గ్రామమునసబు శ్రీ యం. నారాయణరాజాగారు తెల్పుతున్నారు.

వ్యాక్సినేషను, ఇనాక్యులేషను నిర్బంధంగానైనా చేయడం అవసరం. వేసుకోడం, వేకపోవడం ప్రజలకు వదలివేయడంవల్ల, మూఢత్వంతో ఎక్కువమంది వేయించుకోక, వ్యాధి ప్రబలుటకు కారకులౌతున్నారు.

మశూచికి కాకరాకుపసరు శ్రీఘ్రంగా అద్భుతంగా పనిచేస్తున్నది. (గతవారం జమీన్‌రైతులో తెల్పబడివున్నది) దానిని వాడండి.

* * *

## మద్దిపాడులో శిబిరం

ఒంగోలు తాలూకా భారత్ సేవక్ సమాజంవారి ఆధ్వర్యమున మే నెలలో విద్యార్థి, యువజన శిక్షణ శిబిరం జరుగును. 105 మందికి మాత్రమే అవకాశమున్నది. కళాశాల హైస్కూలు విద్యార్థులు 80, యువకులు 20, సంఘసేవకులు ఐదుమంది తీసుకోబడుదురు. దరఖాస్తులు నాకేర, పంతపేట, ఒంగోలుకు పంపవలెను.

—వాదెంద్ల వెంకటేశ్వరరావు—కన్వీనరు.

* * *

## కమ్మపాళెం సవరణ

గతవారం రామమందిరానికి యివ్వబడిన భూదానాల జాబితాలో వింజం వెంకయ్యనాయుడుగారిచ్చిన 1 ఎకరా, పొద్దె మందరరామానాయుడుగారిచ్చిన 25 సెంట్లు తప్పిపోయినవి. పాఠకులు వీటినిగూడా గతవారం వారితో చేర్చి చదువుకోవలెను.

—సం.జ.రై.

* * *

## చామదల జ్యోతిష్కుని మరణం

జ్యోతిశ్శాస్త్రజ్ఞులు శ్రీ భట్టరు లక్ష్మీనారాయణగారు 7 తేది పరమ పదించారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులకు జ్యోతిషం చాలకాలంగా చెప్పుచుండిరి. లక్ష్మీనారాయణగారి కుటుంబానికి మా సానుభూతి.

—పచ్చారి వెంకటేశ్వర్లు

—


## ఇల్లు—ఖాళీ స్థలం అమ్మకం

నెల్లూరు దండాయుధ పురములో, (ఆచారివీధికొనను) కోర్టుకు, కాలేజీకి, బస్టాండుకు దగ్గరగావుండే నా యింటిని, ఖాళీస్థలాన్ని రెండు భాగములుగా చేసి అమ్ముచున్నాను. సుమారు 29 అంకణముల మిద్దెయిల్లు - దానిచుట్టూ ఖాళీస్థలం 71 అంకణాలు ఒక భాగం. మోటారుషెడ్డు, 89 అంకణాల ఖాళీస్థలం రెండవభాగం. కొనదలచినవారు రెండుభాగాలు మొత్తముగా గాని - ఒక్కొక్క భాగం వేరువేరుగా గాని కొనవచ్చును. కావలసినవారు సుబేదారుపేటలో డాక్టరు అల్లాడి మహాదేవయ్యగారితో మాట్లాడేది.

— మామిడిపూడి వెంకటరంగయ్య.

## ట్రాక్టరు అమ్మబడును

నాగేలు వగైరా పరికరములతో కూడిన ఫార్మాల్ ట్రాక్టరు - ట్రైలరు అమ్మబడును. మంచి ఆర్డరులో వున్నది.

—: వివరములకు :—

మధుసూదన టెక్స్టయిల్సు
(ఆంధ్రాబ్యాంకు ప్రక్కన)
ట్రంకురోడ్డు—నెల్లూరు

పిఠాపురం శర్మగారి
## తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్లల సీసా రూ. 1—50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమ గోదావరిజిల్లా

## పసిరికలు - - కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

## సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

అన్నిరకాల పుస్తకాలు పత్రికలకు
జనతా బుక్‌స్టాల్
బస్టాండు
గూడూరు - నెల్లూరు

# కోడిముత్తైదువ

### *** శ్రీ ఉండేల మాలకొండారెడ్డి ***

జంతుజాలమందు శ్యానమ్ము వలె, నీవు
పులుగుకోలమునందు భూజములకు
సూర్యుదానవుటు కోడిముత్తైదువా!
మనవిరొయిదమ నీకు కోటులందు!

కోకిలమ్మ బగిది కూరుకట్టనిదాన!
కాకినో శతియుసు కాలిదాన!
చిలుకరణే వన్నె యూకలుగలదాన!
గుణములున్న దాన! కోడి దాన!

బిడ్డలం తెచ్చి, పాటుపడి,
తిండిగడించి, వరింతు, విందులో
పెట్టరలేవు, నిన్నలతి
జీవిగ పెంచిన నేమి కూటికై
దబ్బరలాడు పోమరులం? ఈ
దార్త గుణాఢ్యము నీచరిత్రం, వెక
గబ్బము వ్రాయవచ్చున జ
గమ్ములు మెచ్చ, క్రమైకజీవనీ!

అడవిలోన స్వేచ్ఛ నడయాడు నిను బట్టి
బట్టి తెచ్చినరుడు స్వార్థపరుడు,
గతము మఱచి చేయు పరిహాసముల్ కొల్ల, గా
పురము పెట్టినావు పెరటిలోన.

కలికితురాయి క్రొందొగరు
కాంతులనీనుచునుండ, స్వాగతం
కల విహరించు నీపతి
కాంతలు నర్మ్యమృదూక్తులాడ, నీ
వలపుల వల్లభుండిటకె
వచ్చెడువాడు, నఖాగ్ర విస్ఫుర
ద్బల కలితుండు నీకు దగు
ధర్తగదో చెడి నన్నిధంగులన్.

కాలికి గత్తికట్టి ధన
కాంక్షను పందెము పెట్టి, వైరితో
నాలము సేయుఁబంపిన ని
జాధిపుకై, తనసుండె రెండుగాఁ
జీలిన నైన పట్టును త్యజింపడు,
ప్రాణములుండ నేలకున్
వ్రాలడు పుంజకోఁడు, అతని
తో సరివచ్చును కర్ణుడొక్కడే.

అట్టి యువకవిరుద్ర గు
ణాధరింబండగునట్టి పుంజరా
పట్టిని పెట్టపట్టితివి
బాపురె! నీవు స్వయంవరమ్మునన్
దట్టపు గూర్మి నాతనిచెం
దన్ గిలిగింతలు పెట్ట నేర్చి, లో
గుట్టు తెలింగి, కేరి కని
కొప్పద, పెంకటి ప్రౌఢకాంతవో!

బుజువు తెలింగి, కూర్మి హృద
యేశ్వరు డాసి, విలాసభావసం
ధృతిగతి సంగమించెదవు,
వింతగ గర్భముఁదాల్చి, అండ సం
తతిఁ గురియింతు నీవరుల
దాపున, వారి తుపాకుజంగవే

పాళమయిపోక నీకు నోక
మైనను దక్కదె కొక్కరోంగ నా!

నిటుమిసంబన్ని కూర్చి, నంతి
పెన్పు రిపాయునముగ రచించి, వ్రి
క్కుటు నవపిండకతికి ను
భోజ్య మొనర్చి, యువన్ని చేర్చి, ము
చ్చటగ, సితాంత ఖాందముగ
వర్చిన కల్పయొనండో కాని, ఈ
క్కుటు జనయిత్రి! నీ యుదర
గోళములోన నివాసముండెడిన్.

వ్రింగినవన్ని గ్రుడ్లు మింగి, తక్కనయవి
వదలెఁ పెంపుదండ్రి పాదుగునుడు
తెక్కుమాకొనవు "కిక్కురు" మనపెంత
నమ్మకమ్మె నీకు నరులమీద!

తిండిలేక, తనువు బెండయ్యె, దిగులుతో
కుమిలికుమిలి గుండె కొలిమియయ్యె
గ్రుడ్లు వదలితావు కోడిమాలాల! నీ
నిరశన వ్రతమ్ము నిరుపమమ్ము.

అండములోని జీవము న
వాంకురమై, చిగురై క్రమానమై
పండినదేమొ నీచిర త
పః పరిపాకము చేత నేఁడు, లో
నుండి వినంగవచ్చు నది
గో! శిశురోదన, మింక ముక్కుతో
అండమునంది కొట్టి ప్రస
వావసరమ్ములు తీర్పఁబూనుమా!

కన్నతుం, ననూరుఁగావించెఁ గర్త్యత
బ్రహ్మ యంతవానికన్న, వినత,
పూర్ణ వృథుకములకె పురుడుపోసెదు నీవు
చంచుతెంత బుద్ధిశాలి యారు!

కొన్ని గులాబిగుత్తులను
కొన్ని నవాంబుజ కుట్మలచ్ఛటల్
కొన్ని తమాలపత్రములు
కొన్ని కపందగు వెన్నముద్దలున్
కొన్ని శశాంకబింబములు
గ్రుడ్డులు వెల్వడి మైనిదిర్చి, నీ
సన్నిధినిల్చి పల్చినవి
జాలిరొలుంగునఁ గాకలీధ్వనుల్.

శాలకుక్కుటములు బంతులు ముద్దచే
మంతులనగ చుట్టు గంతులిడగ,
దర్శనీయవగుదు, తారకాగణముతో
చందమామ ధువిలి జాలిలవనగ.

మంత్రిసానివీవె మాతృదేవతవీవె
దయతలిర్పఁ బెంచు తండ్రివీవె
అన్నిటకరైన అమ్మవు, నీ ప్రేమ
తోడుకొలువ నెవరిచేతనగును?

ఎక్కడనేని పద్దు విని
పించినజాలను, నిక్కనిక్క న
ద్దిక్కులయందు చక్రమువని తేర్చి,
మహాద్భుతయుదాచకస్వరాన్
గ్రక్కునఁబిల్చి, వాట తమ
కమ్ముగ దవ్వులనున్న పిల్లలన్
రెక్కలచాటుకొందువర
కే! యెటు పేర్చితివిట్టి నాగ్యతల్.

రక్కసిడేగ, నీ సొగసు
రంగుల పిల్లల నాహరింప, నీ
చక్కకి వచ్చుటన్ దెలిసి,
చంగున నింగికెగిరి, విద్యుత
ద్దిక్కరణ క్రుద్ధధారధిర
దృక్కులతోఁ బగతున్ నఖమ్ములన్
ముక్కున రక్క డిగ్గదవు
భూమికి, గెల్చిన యూన్సిరాణివై.

నీకు నీయమంగు నినువులకు దప్పు
కరుల కెఱుగరాని భాషలోన
మూగసైగలోన ముద్దుగా బిడ్డలఁ
బిలుతువీవు, హితవు పలికెదీవు.

ఆకలితోఁ గుమార వర
దాయకమౌల్ నినుఁబట్టమెట్టి, కే
యూరకతో పుర్యుతో పాదిరి
యప్పుడె గుక్కైనకూరగా, జగా
పాకముగా రచించి, పరి
పాక్యముగఁ బంచెద, విట్లు బిడ్డలన్
సాకుట నినుఁబాచి మను
జ బ్రువులందరు నేర్వగావలెన్.

"ఎందుకు పెంపగావలయు
నీకలు వచ్చిన మిమ్ము, పొందు ప్య
చ్చందు" అటంచు వందనుల
జాలివహింతుక, పాటుద్రోలి, దీ
నిందలి ధర్మమర్మము గ్ర
హింపమిచేతగదా నరుల్ వృథా
బందములన్ దగుల్కొనుట,
పండితపుత్రులు భుంత లోటయున్.

నిన్ను "పలావు" చేసి రమ
ణీయముగా భుజియించిఁ శ్రేష్ఠ ధీ
మన్నులు, నిద్రపోవు గుర
వన్నవు మేల్కొని, కేశమేని, నీ
మున్నితమైన ప్రేముడియు
సూరతయున్ బుఱుబద్ధ రాగభో
గోన్నతియున్ గ్రహించుపెద,
సర్వ సుభిక్షముగా వెలుంగదే?

---

## కేరళ — (5వ పేజీకొరవ)

ట్లున్నది. ట్రేడ్ యూనియన్ల, రాజకీయపార్టీల కార్యకర్తలు ఒంటరిగా బహిరంగంగా తిరగడానికి వీల్లేకుండావుంది. గుంపులు గుంపులుగా తిరగాల్సిందే. నోరువిప్పితే తమ పరిస్థితి ఏమౌతుందోనని, ఏ కష్టాలు సంభవిస్తాయోనని ఒక స్నేహితుడు చెప్తుంటే విని ఆశ్చర్యచకితులమై పోయాము. అతని సహచరుడు ఇటీవలనే హత్యగావించబడ్డాడు. తర్వాత తానే ఆహుతి అవుతానేమోనన్న అతని భయాన్ని మతవిధ్రి మూలంక్రింద ఎలా త్రోసివేయగలం?

కిల్యాన్ వద్దగల తేయాకు ఫ్యాక్టరీలో పనిచేసే స్త్రీ కార్మికులపై లాఠీచార్జి చేయబడిందని శ్రీ శ్రీకాంత్ నాయర్ నాతో చెప్పారు. ట్రాఫిక్ పోలీసు మాదిరిగానుండా, తెల్లదుస్తులు ధరించిన రిజర్వుపోలీసువారు లాఠీచార్జి చేశారు. కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులైన ఆ కార్మికులను, తమను దావమోదింది రాష్ట్రపోలీసుకాదని విహ్వలపోలీసుఅని నుసనుసలు ప్రారంభించారు.

శాంతి భద్రతలను దెబ్బతీసి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు కలిగించాలని కమ్యూనిస్టులు క్రమప్రకారం చేస్తున్న ప్రయత్నాలు ప్రజలను నిస్పృహకు పరచలేదు.

గ్రామాలలో రక్తపాతములు సంభవించినాయన్నవి. రాజకీయాల్లో ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. సభలకు బహుజనం రావడమేకాదు, శ్రద్ధతో అత్యంత శ్రద్ధాళువులై వింటున్నారు. సభలలో కేకలుగాని, గలభా చేయడంగానిలేదు. పరిస్థితులను అర్థం చేసుకోవాలనే ప్రజల ఆసక్తి, ఏదైనా వివరాలతో కూడిన తాత్పర్యసహితమైన వ్యాఖ్యానాలను వివరంలో వారి ప్రత్యేక్షగ విస్మరించరానిది. కేరళప్రజలు తీవ్ర రాజకీయ సింహావలోకనంలో నిమగ్నులై వున్నారని నేను విశ్వసిస్తున్నాను. వారి దీర్ఘాలోచన అనే సుల్లి చేపనుండి ఒక ముత్యమువంటి క్రొత్త నిర్ణయము రూపొందించుకుంటుంది.

కొందరు దివ్యమైన యువక కార్యకర్తలు కమ్యూనిస్టులనుండి తెగతెంపులు చేసుకొంటున్నారు. వారి పట్టుగొమ్మలైన స్థానాలు యింకా చెక్కుచెదరలేదు. కాని తరుణ వయస్కులుకాని కార్యకర్తలు నెమ్మదిగా చెదిరిపోతున్నారు. వారిని భక్తితో చూడడానికి సమయానుకూలమైన సహోద్యోగ పార్టీ చుట్టూ చేరుతున్నారు. అట్టివారిలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలపరచినవారు, కాంగ్రెసును బలపరచినవారుకూడ కలరు. ఇప్పుడు వారు కమ్యూనిస్టుల పాలబడ్డారు. వారి మద్దతు ప్రస్తుతం లాభకరం కావచ్చునేమోకాని మొత్తంమీద చాల హానికరం.

కేరళలో వున్నన్ని దినపత్రికలు దేశంలో మరెచ్చటాలేవు. కొనిగాని, అడిగి తీసుకొనిగాని ప్రతివ్యక్తి వార్తాపత్రిక చదువుతారు. రాష్ట్రంలోవున్న పత్రికలలో పాతికవంతులోగా, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాయి. మిగతా పత్రికలు తీవ్రంగా విమర్శిస్తాయి. ప్రభుత్వాన్ని బలపరచే పత్రికల సర్క్యులేషన్ దెబ్బతినడం, విమర్శించే పత్రికల సర్క్యులేషన్ పెరగడం, ముఖ్యంగా గమనించదగిన విషయం.

### బలముడిగి పోతున్నది

క్లిష్టసమస్య దేనినీ కమ్యూనిస్టులు పరిష్కరించలేకపోవడం అందరికీ సువిదితమే. శక్తివంతమైన మలబారు వుపాధ్యాయ సంఘం ఎన్నికల్లో ఇటీవల కమ్యూనిస్టులకు కల్గిన అపజయం, కనువిప్పువంటిది. చేసిన వాగ్దానాలను కమ్యూనిస్టులు చెల్లించుకోలేక పోవడం, తమకు ముందుండిన పాలకుల చెడ్డలక్షణాలను వీరు కాపీకొట్టడం - ఉదాహరణకు చాల మంది ప్రముఖ కమ్యూనిస్టులు మంచి శక్యానివాసగృహాలను నిర్మించుకొంటుండడం, ప్రజలను మభ్యపెట్టలేక పోయినవి. అంతేకాదు. ప్రజల ఆసక్తి పెరుగుతున్నది. అనుకూల ప్రతికూల 'హిస్టీరియా' ఏమీలేదు కాని, కేరళలో నేడు శాంతంగా ఆలోచించి విషయ నిర్ణయం చేయడం, దూరదృష్టితో పరిశీలించడం పరిశీలించదగిన విషయం.

కొందరు ప్రముఖవ్యక్తులు - న్యాయవాదులు, పాత్రికేయులు, ప్రతినిధులు ఒక విచారణసంఘంగా ఏర్పడి ఆ రాష్ట్రమును పర్యటించి, సాక్ష్యాన్ని సేకరించి, అన్ని పక్షాలను విచారించ గలిగినచో, కేరళ స్థితిగతులపైగల వివాదం పరిష్కారం కాగలదని భావిస్తున్నాను. అలాంటి స్వతంత్ర పరిశీలనను కమ్యూనిస్టులు అంగీకరిస్తారా? కేరళ ప్రజాభిప్రాయం అందుకు సుముఖంగా వుంది. కాని అట్టి విచారణను వ్యతిరేకిస్తే, యీ సంవత్సరం జరుగనున్న పంచాయితీ ఎన్నికలలో విస్పష్టంగా ప్రజావాణి వినిపించగలదు.

అప్పుడు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం నిర్వీర్యమైన శక్తిఅయినదని తెలియడం కాగలదు.

(సోషలిస్టు కామెంటరీ సౌజన్యంతో)

---

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
ఇక్కడ అన్ని మందులషాపులలోను దొరకును

# అరబ్‌రాజ్యాలలో రాజకీయ తుఫాను

శ్రీ గోగినేని సురేంద్రనాథ్ అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో వ్యాపార నిర్వహణ, పత్రికారచనలో పున్నతవిద్యను అభ్యసిస్తున్నారు. వీరు రంగాగారి సోదరులు శ్రీ వెంకటప్పయ్యగారి పుత్రులు. వీరి సోదరుడు నాగేశ్వరరావుగారుగూడా అమెరికాలోనే చదువుతున్నారు. సురేంద్రనాథ్ అరబ్‌రాజకీయాలనుగూర్చి పంపిన వ్యాసాన్ని దిగువ ప్రకటిస్తున్నాము.

—సం. ఆం. రై.

మధ్యప్రాచ్య రాజకీయాలలో, ఇటీవల, దినదినము నూతన ప్రభుత్వాలు, రాజకీయ ముఠాలు, ధోరణులు ప్రబలమవుతున్నాయి. నూతనగముల సంపదతో, నూతనంగా ఏర్పడిన రాజకీయ వ్యవస్థలతో, మధ్యప్రాచ్య దేశాలయిన ఇరాక్, ఇరాన్, జోర్డాన్, సౌది అరేబియా, ఈజిప్టు, లెబనాన్‌లు ప్రపంచ ప్రజలదృష్టిని అధికంగా ఆకర్షించసాగినవి. ఈనాడు అన్ని దేశాలలోను, గత రెండు ప్రపంచయుద్ధాల ఫలితంగా, శాంతి నినాదాలు వినబడుతున్నాయి. కాని, కేరోక వైపు కేపిటలిజం, కమ్యూనిజం అనే రెండు ప్రబలమైన శక్తులు, ఒకదానిని మరొకటి కబళించాలని ప్రయత్నిస్తున్నాయి. అందు చేతనే, ద్వితీయ ప్రపంచయుద్ధము ముగిసి పదిసంవత్సరాలు దాటినా, అన్ని దేశాలలోను ఇంకా శాంతి సమ్మద్యావాలు ఏర్పడలేదు. పైగా కేపిటలిజానికి కమ్యూనిజానికి ప్రతిబింబాలయిన అమెరికా రష్యాలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో 'కోల్డ్ వార్'ను ప్రోత్సహించుచున్నాయి.

**శ్రీ గోగినేని సురేంద్రనాథ్**
**ఎం. ఏ., ఎల్‌ఎల్. బి.**

ప్రజాస్వామికవాదుల కూటమి నాయకులుగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు; ప్రజావాదుల కూటమి నాయకులుగా రష్యా, చైనాలు వేర్వేరు కూటాలు ఏర్పరచుకొని, రక్షణసంధులు చేసికొని, అవసరమైతే, ఒకరి నొకరు ఎదుర్కొనేందుకు, ఆయుధ, వస్తు, మనుష్య, బలగాలతో సిద్ధమైయున్నారు. అరబ్ దేశాలయిన ఈజిప్టు, సిరియా, జోర్డాన్, సౌదిఅరేబియా, ఇరాక్, ఇరాన్, లెబనాన్‌లు వరల్డ్‌మ్యాప్‌లో అతికీలక స్థానంలో వున్నందున, అమెరికా మరియు రష్యాల రాజకీయ ధోరణులు, ఈ దేశాల రాజకీయాలలో సహితము ప్రబలమవుతున్నాయి.

## సౌది అరేబియా

సౌది అరేబియాలో, సౌది అరేబియా రాజా సౌద్, అంతరంగిక, విదేశీయ వ్యవహారాలలో, తనకుగల పెత్తనాన్ని తన సోదరుడు ప్రిన్స్ ఫైజల్‌కు, అప్పగించాడు. ఈ వార్త ఇటీవల, ప్రెసిడెంట్ నాసర్ అధ్వర్యాన నూతనంగా ఏర్పడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాజధాని కైరోలో చాల సంతోషాన్ని కలిగించింది. నాసర్ పాలిటిక్స్‌కి ఇది విజయసూచనగా కైరోపత్రికలు వ్యాఖ్యానించాయి. సౌది అరేబియా రాజా సౌద్, నాసర్‌ను మర్డర్ చేసేదానికి ఈజిప్టులో తిరిగి సింహాసనాన్ని నెలకొల్పేదానికి ప్రయత్నించినాడని నాసర్ ఆరోపించిన విషయము మనకు తెలిసినదే.

## లెబనాన్

లెబనాన్‌లో ఇటీవల పునర్నిర్మాణము గావించబడిన ప్రధాని సామియల్ సొల్ కేబినెట్, లెబనాన్ విదేశాంగ విధానముపై ప్రజాపక్ష ప్రతినిధుల సవాల్‌ను ఎదుర్కొనవలసి యున్నది. లెబనాన్‌లో ప్రజాస్వామ్య దేశాలయిన అమెరికా బ్రిటన్లను బలపర్చాలని కొందరు, అరబ్ దేశాల ఏకీకరణకు ప్రయత్నిస్తున్న నాసర్‌ను బలపర్చాలని మరొకముఠా దెబ్బలాడుతున్నారు. ప్రజలలో అరబ్ రాజ్యాల ఏకీకరణవైపు మొగ్గ కనిపిస్తున్నది.

## ఇరాక్

ఇరాక్ ఈమధ్య క్రొత్తగా ఏర్పడిన అరబ్ ఫెడరేషన్ రాజకీయ కేంద్రంగా మారినది! అరబ్ ఫెడరేషన్‌లో ఇరాక్ జోర్డాన్ దేశాలు కలసియున్నవి. ప్రముఖ రాజకీయవేత్త నూర్ యుసైద్ ఈ క్రొత్తగా ఏర్పడిన అరబ్ ఫెడరేషన్ను బలపరుస్తున్నారు. ఈ నూతన అరబ్ ఫెడరేషన్ అమెరికావారి ప్రోద్బలంతో ఏర్పడినదని, తగిన బలసంపత్తి లేదని, నాసర్ అధ్వర్యాన ఏర్పడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌తో కలసిపోవాలని నాసర్ ప్రభృతులు హెచ్చరిస్తున్నారు. కానీ, మధ్యప్రాచ్య రాజకీయాలలో దినదినము పెంపొందుతున్న ప్రెసిడెంటు గమాల్ అబ్దుల్ నాసర్ ప్రాబల్యాన్ని అరికట్టేందుకు, అరబ్ ఫెడరేషన్ ఏర్పాటు అయిందని, ప్రజాస్వామిక వాదులందరూ అరబ్ ఫెడరేషన్‌లో చేరాలని, ఫెడరేషన్ వాదులు హెచ్చరిస్తున్నారు.

## యునైటెడ్ అరబ్ రిపబ్లిక్: నాసర్ నాయకత్వం

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఈజిప్టు, సిరియాల కలయికతో ప్రెసిడెంట్ నాసర్ అధ్వర్యాన ఇటీవల ఏర్పడినది. అరబ్ ప్రజల ఏకీకరణ ఈ ఫెడరేషన్ ముఖ్యోద్దేశ్యము. ప్రెసిడెంట్ నాసర్ అరబ్ ప్రజల నాయకుడుగా భావించుకొంటున్నాడు. 39 సంవత్సరాల నాసర్ గతవారం సిరియా పర్యటించాడు. డెమాస్కస్‌లో ప్రజల విజయధ్వానాలలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నిర్మాణాన్నిగురించి, అరబ్ రాజ్యాలలో ఇంపీరియలిస్టుల జోక్యాన్ని ఆయిల్ పెత్తందార్ల ఆధిపత్యాన్ని నిరసిస్తూ ప్రసంగించాడు. కైరోకువచ్చిన తర్వాత ఈజిప్టు యుక్తుల మెజారిటీతో క్యాబినెట్ ఏర్పాటుచేశాడు. తటస్థ రాజకీయ విధానాన్ని అరబ్ రిపబ్లిక్ అవలంబిస్తుందంటూ, కేరోకవైపు అమెరికా బ్రిటన్లనుగూర్చి నిశితవిమర్శ చేశాడు. రష్యానుగురించిమాట్లాడలేదు. కాని రష్యా అభిమానపరుడుగా ఎంచబడుతున్న సిరియన్ ఆర్మీ చీఫ్ బిజ్రిని డిస్మిస్ చేసాడు. ప్రెసిడెంట్ నాసర్ ఒకవైపు తన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రాబల్యాన్ని అధికరించేస్తూ కేరోకవైపు ఇరాక్ జోర్డాన్ హాషమైట్ (Hashemite Kingdoms) రాజరికాల ఏర్పాటయిన అరబ్ ఫెడరేషన్ ను ఇంపీరియలిస్టుల తొత్తు అని దుమ్మెత్తి పోస్తున్నాడు. అరబ్ ప్రజల, అరబ్ రాజ్యాల, సెంట్రల్ ఫిగర్‌గా, నాయకుడుగా, అయ్యేందుకు నాసర్ తీవ్రంగా ప్రయత్నము చేస్తున్నాడనవచ్చును.

ఈ వాతావరణం ఇలావుండగా, ప్రిన్స్ ఫైజల్‌కు, దేశీయ విదేశీయాధికారలనప్పగిస్తూ, సౌదిఅరేబియారాజా ప్రకటన గావించాడు. సౌది అరేబియారాజా ప్రకటన అర్థంకాయితో పత్రికలు రాజకీయవాదులు భావించినట్లే నిజమయితే నాసర్ రాజకీయ ప్రభావము సౌదిఅరేబియాకు కూడ ప్రాకినదనవచ్చును. ఇంతవరకు, సౌదిఅరేబియా ఈ రెండు అరబ్ ఫెడరేషన్లనుధ్య మధ్యవర్తిగావుంటున్నది. కాని, ప్రిన్స్ ఫైజల్ రాజకీయధోరణి ఈ రెండు అరబ్ రాజకీయ కూటాల కలయికకు దోహదమిస్తుందో, లేదో నూతన కలహాల అగ్నిజ్వాలలకు అవకాశమిస్తుందో చూడవలసియున్నది.

## జోర్డాన్ పరిస్థితి

హాషమైట్ (Hashemite dynasty) రాజకుటుంబానికి చెందిన జోర్డాన్ ప్రభుత్వము అరబ్ ఫెడరేషన్‌లో భాగస్వామి అయినందున, జోర్డాన్ నేడు చాలా విషమపరిస్థితిలో చిక్కుకొన్నది. ఇరాక్‌కున్న ఆయిల్ గనులు కాని, ఒకటే మతానికి ఆచారానికి చెందిన జనాభా కాని జోర్డాన్‌కి లేదు. జోర్డాన్‌లో, రెఫ్యూజీలు, పాలస్తీనానుండి వచ్చిన కాందిశీకులు, అధికంగా కలరు. ఇరాక్ 'ఆయిల్ మనీ' సప్లయి అయినంతవరకు, జోర్డాన్ బయటినుండి వచ్చే రాజకీయ ప్రమాదాలను బాధలను తట్టుకొనగలదు. కాని చాల ప్రమాదకరమైన 'స్పాట్'లో జోర్డాన్ వున్నది.

## అరబ్‌ప్రజల ధోరణి

అరబ్ ప్రజలు, ఇతర ఆసియాదేశాలలోని ప్రజల మాదిరే చాల దారిద్ర్యము బాధలుపడుతున్నారు. చిరకాలంగా, అరబ్ ప్రజలు ఏకంగావాలని వాంఛిస్తున్నారు. అరబ్ ప్రజల అభిమానాన్ని నాసర్ అధ్వర్యాన ఏర్పడిన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ చూరగొంటుందో లేక ఇరాక్ జోర్డాన్ రాజుల అధికారంక్రింద ఏర్పడిన అరబ్ ఫెడరేషన్ చూరగొంటుందో చూడవలసియున్నది. అరబ్ రాజకీయాలలో ఇటీవల చెలరేగిన ఈ రాజకీయ తుఫాను ప్రపంచంలోని మేధావులు, శాస్త్రవేత్తలు, రాజకీయ వేదాంతులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వాధినేతలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ప్రపంచములో కొరియా తరువాత తిరిగి 'చిచ్చు' రగుల్కొంటే, మిడిల్ ఈస్టులోనే రగుల్కొనవచ్చు అని, అమెరికా, రష్యాలు, వాటి ఉపగ్రహ రాజ్యాలు, రక్షణ కూటాలతో, సైనిక ఆయుధ సంపత్తులతో 'రెడీ' అయివున్నాయి. కాని, ప్రపంచములో అతి ప్రాచీనమైన నాగరికతలకు ఆలవాలమైన ఈ దేశాలు విజ్ఞతను ప్రదర్శించి తిరిగి మానవాళిని, మరొక దారుణమైన యుద్ధరంగములోనికి యీడ్వకుండా, ప్రజల ఆర్థిక సాంఘిక, నైతిక, అభివృద్ధికి కృషిచేయుటకు పూనుకొంటే శ్రేయస్కరము. అరబ్ ప్రజలు, అరబ్ దేశాలు, ప్రభుత్వాలు, అగ్రరాజ్యాలచేతి కీలుబొమ్మలు కాకుండా నిజమైన, వ్యక్తిత్వాన్ని నిరూపించుకొని దారిద్ర్యముతో పురాతన ఆచారాలతో కృంగిపోతున్న రైతుకూలీప్రజలను, నూతన సాంఘిక, ఆర్థిక వ్యవస్థను నెలకొల్పగలరని, శాంతి సాధకులు తోడ్పడగలరని, భావించుచున్నాను.

—

# శ్రీమద్రామాయణము

(2-వ పేజీ కొరవ)

నిన్ను ఏ ఆయుధము చంపలేదు. నీకిచ్చవచ్చినప్పుడే నీవు మృతి నొందగలవు. నీవు చిరంజీవివి. నాయనా! నీవు కేసరి క్షేత్రజపుత్రుడవు. వాయుదేవుని ఔరసపుత్రుడవు. తేజోబుద్ధి పరాక్రమములందు నాయువుకు సాటియైనవాడవు. నీ బలాధ్యముచేతను నీవు మరుగతుండగవు; నిగర్వివి. నీకిప్పుడు మమ్ము రక్షింపగలవాడవు. నీవొక్కండవే రామకార్యమును నెరవేర్పగల ధీమంతుడవు. సముద్రలంఘనము నీకసాధ్యముకాదు. దుఃఖార్ణవమున మునిగియున్న ఈ గొప్ప వానరసైన్యమును కడతేర్పగలవాడవు నీవే!

"నాయనా! నీ ఆకారమును పెంచుము. నీవు గరుత్మంతునితో సమానుడవు. నేను ఒకప్పుడు నీవంటి బలాఢ్యుడనే. విష్ణుమూర్తి త్రివిక్రమావతార మెత్తినప్పుడు నేను ప్రపంచమునంతయు ఇరువదియొక్కమారులు చుట్టివచ్చితిని. క్షీరసముద్రమును చిలికినప్పుడు నేను దేవతల పంపున నాలుగుదిక్కులు ద్రిప్పరికెక్కు మూలికలను సేకరించి తెచ్చితిని. ఆనాటి బలమంతయు ముసలివాడనగుటచే నాకు క్షీణించిపోయెను. వృద్ధాప్యముచే నా శక్తి యుడిగెను. ఓ అంజనాపుత్రా! ప్రస్తుతము మేమందరము నీ మీదనే ఆధారపడి యున్నారము. గుణశ్రేష్ఠా! నిన్ను ప్రార్థించుచున్నాము. ఈ కోతిమూక నీ వీర్యమును గాంచనున్నది. ఆలస్యము చేయవలదు. నీ దివ్యశక్తిచే నీ దేహమును పెంచి మహాసముద్రమును దాటి మా కష్టములను కడతేర్పుము." అని వృద్ధుడైన జాంబవంతుడు హనుమంతుని ఉత్సాహపరిచెను, అతనిలో దాగియున్న బలధైర్య సాహసములను ప్రేరేపించెను. వెంటనే హనుమంతుని దేహము పెంపొంద నారంభించెను. వానరులు కన్నులారా గాంచుచుండగనే వాయునందనుడు గంభీరమైన మహాకాయమును పెంచెను. అప్పుడతని దేహకాంతులు దేదీప్యమానముగా తేజరిల్లుచుండ అంగదుడు, అతని అనుచరులు సంతోషాతిశయములతో పెనుగొనినవారై స్తోత్రములు గావించిరి.

జాంబవంతునిచే తన దివ్యశక్తిని జ్ఞప్తి చేయబడి మహాకాయమును పెంచిన హనుమంతుడు ఉత్సాహముతోడ రామకార్యమును సఫలము చేయ నెంచి, "నేను మీ వాక్యానుసారము చేసెదను. నేను గగనమార్గమున సాగరమొక్క దాటుటతో ఈ మహాసముద్రమును లంఘించి లంకాపురమున సీతాదేవిని నిశ్చయముగా గాంచెదను. మీరు సంతోషముతో నుండుడు. నేను మరలివచ్చి మీకు శుభవార్త నాలించెదను. నే నెగురునప్పుడు ఈభూమి నా ధాటికి తాళజాలదు కాన ఈ మహేంద్ర పర్వతాగ్రము నెక్కి లంఘించెదను" అని చెప్పి మహేంద్రపర్వతశిఖరముపై నెక్కి తన పిక్కబలమును జూపుచు పర్వత మదురునట్లు ఇటునటు నడిచెను. భీకరమైన అతని కాళ్ళ తాకిడికి పర్వతము నివసించుచున్న ప్రాణికోటి అంతయు గడగడలాడుచు తమ స్థలములు విడిచి అల్లకల్లోలముగా పరుగెత్తసాగెను. ఆ విధముగా హనుమంతుడు పర్వతము నధిరోహించి సముద్రలంఘనమునకు వ్యూహ మొనర్చుచుండెను.

కిష్కింధాకాండము
సమాప్తము.

(సశేషము)

# గూడూరు వార్తలు

*** మా విలేకరి ***

## వయోజన విద్యాకేంద్రం

ప్రపంచ ఆరోగ్యదినము, చింతవరం జాతీయ విస్తరణ సేవాకేంద్రంవారి ఆధ్వర్యాన, గూడూరు పట్టణంలోని హరిజన పాఠశాలలో, జరిగింది. ఆ సందర్భంలో అక్కడ ఒక వయోజన విద్యాకేంద్రం ప్రారంభించబడింది. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ టి. రాజగోపాల్, సాంఘిక విద్యాకార్యకర్తలు శ్రీయుతులు చిత్రకవి ఆత్రేయ, కుమారి కె. సరస్వతిగారలు సాంఘిక విద్యాప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు.

* * *

## ఆంధ్రమహిళామండలి

గూడూరు ఆంధ్ర మహిళామండలి వార్షికోత్సవము యీ నెల 9 తేది బుధవారం సా. 5 గం॥కు మండలి కార్యాలయ ఆవరణంలో వైభవంగా జరిగినది. నాటిసభకు శ్రీమతి డా॥ మాథ్యూస్ అధ్యక్షత వహించారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి చేవెట్టి కృష్ణమాంబ గారు స్వాగతం చెప్పారు. కార్యదర్శిని శ్రీమతి యస్. శారదాంబ నివేదికను సమర్పించారు. మండలి యాజమాన్యంక్రింద ఒక శిశుపోషణ కేంద్రాన్ని స్థాపించి నిర్వహించాలని శ్రీమతి కృష్ణమాంబగారు సూచించారు. కుమారి కళావతి కుటీర పరిశ్రమల గురించి, శ్రీమతి గాలి ఆదెమ్మగారు మహిళామండలి అభివృద్ధికి సాయపడినవారికి కృతజ్ఞత తెల్పుతూ, శ్రీమతి నోగినేని సుశీలాదేవి నిర్మాణకార్యక్రమాన్ని వివరిస్తూ మాట్లాడారు.

తర్వాత విచిత్ర వేషధారణ, నృత్యము, 'కరుణామయి' నాటకం 'స్త్రీలకుప్రత్యేకము' అను నాటిక ప్రదర్శింపబడినవి. ప్రదర్శనాలలో గెలుపొందినవారికి శ్రీమతి బిందూ లూథర్ బహుమతులు పంచారు.

* * *

## ఇరకం దొమ్మీ కేసు

గత సంవత్సరం జూలై నెలలో సూళ్ళూరుపేట తాలూకా ఇరకం ద్వీపంలో 60 మంది పట్టపువారు (చేపలపట్టేవారు) హరిజనవాడపై దొమ్మీజరిపి ఆడవారిని మానభంగం చేశారని కేసుపెట్టారు. తిరిగి పోలీసు పెట్టిన కేసును వెంకటగిరి జుడిషియల్ సబ్ మేజస్ట్రేట్ శ్రీ సుబ్రహ్మణ్యంగారు విచారించి, గత నెలాఖరులో తీర్పుచెప్తూ ముద్దాయిలను నిర్దోషులుగా భావిస్తూ వారిని విడుదలచేశారు. ఈ కేసులో పోలీసు విచారణ అసంతృప్తికరంగా వుందని మేజస్ట్రేట్ అభిప్రాయపడ్డారట.

* * *

## దాచూరు పోలీసు ధిక్కారం కేసు

గత ఏడాది జనవరిలో రాపూరు తాలూకాలో ప్రొహిబిషను దాడులు చేస్తున్న సందర్భంలో, దాచూరుసమీపంలోని పరమకొండ గ్రామంవద్ద కొందరు కోడిపందెములాడుచుండగా, పోలీసు వచ్చారని ఆ కొట్టు తీయగా, అక్కడ గుమిగూడిన శ్రీజనం పోలీసును ధిక్కరించి, వారిని తప్పించారనే నేరం కేసి వారిని పొదలకూరు పోలీసు 20 మందిపై పెట్టినకేసును, గూడూరు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేట్ విచారించి ముద్దాయిలకు ధర్మసందేహాంయిచ్చి, వారిని విడుదలచేస్తూ తీర్పు చెప్పారు. తీర్పులో దోషులకు బదులుగా నిర్దోషులపై కేసుపెట్టబడిందనే ముద్దాయిల వాదమును మేజస్ట్రేట్ విశ్వసించారట.

* * *

## మంత్రి శ్రీ రంగారెడ్డి

ఆంధ్రప్రదేశ్ అంతరంగిక శాఖా మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు చిత్తూరు జిల్లాలో పర్యటించే సందర్భంలో, యీ నెల 16 తేది జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో గూడూరు వచ్చేశారు. రైల్వేస్టేషనువద్ద మంత్రిగారికి స్థానిక రైతు ప్రముఖులు శ్రీయుతులు యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, మనుబోలు రంగారెడ్డి, యస్. రామలింగారెడ్డి ప్రభృతులు, జిల్లాకలెక్టరు, డి. యస్. పి. ప్రభృతి అధికారవర్గము స్వాగత మిచ్చారు. రహదారిబంగళాలో మంత్రిగారికి రైతుసంఘం తరఫున తేనీటివిందు చేశారు. తర్వాత చిత్తూరు డి. యస్. పి. శ్రీ గోపాలరెడ్డిగారితో కలసి కారులో బయల్దేరి మంత్రి తిరుపతికి వెళ్లారు.

* * *

## సూళ్లూరుపేటలో నగలచోరీలు

ఇటీవల సూళ్లూరుపేట గ్రామంలో నగల చోరీలు జరిగినట్లు తెలుస్తున్నది. స్థానిక వ్యాపారస్థులు శ్రీ అయితా కుప్పయ్యశెట్టి గారి బిడ్డమెడలోని రు. 300/-ల విలువగల నగను, శ్రీ సూళలపాటి వెంకయ్యశెట్టిగారి బిడ్డ మెడలోని నగను ఎవరో అపహరించినట్లు వార్తలు వచ్చినవి. రెండువారాలక్రితం సూళ్లూరుపేట బజారులో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి పిల్లకాయలను మాయచేయటానికి ప్రయత్నిస్తుండగా, సందేహంతో అతనిని పట్టి పోలీసు స్టేషనులో ఒప్పజెప్పినమకూడ, అతనిని పోలీసు వదలివేసినట్లు తెలుస్తున్నది. ఆ సందర్భంలో సబిన్స్పెక్టరు శ్రీ నరసింహంగారు స్టేషనులో లేరటలెండి. పట్టియిచ్చిన నేరస్థుని వదలడం విచారకరం.

---

## హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువ)

లేదు. అయినా ఏ. సి. గారు ఎప్పటికో వచ్చే మంత్రిపదవికంటే ఇప్పటి అధ్యక్షపదవినే తమకు దక్కనివ్వమని సమాధానం చెప్పారట. అయితే ఏ పరిస్థితుల్లోను ఏ. సి. గారు పోటీ చేసే ప్రసక్తి లేదనికూడా తెలుస్తోంది. ముఖ్యమంత్రి గత నాలుగైదు రోజుల్లో, ఏ. సి. తో రెండుసార్లు మాట్లాడినా ఇతర విషయాల గురించి ప్రసంగించారే కాని, మంత్రిపదవి గురించిమాత్రం తమ నోటితో ఏమీ చెప్పలేదట.

పైగా కొందరు అంతరంగికులతో ఏ. సి. సామర్లకోటగార్చి సందేహం వెలిబుచ్చుతూ ఆయన తిరుపతిదేవస్థానం అధ్యక్షపదవిని, సహకార వ్యాపారసంస్థ అధ్యక్షపదవిని సక్రమంగానిర్వహిస్తే చాలునని అన్నారట.

ఇంతకుముందు తమకు ఎన్నో అవకాశాలు పదవులు తప్పిపోయాయనీ, ఈసారి అయినా ఈ పదవి దక్కుతుందని ఆశిస్తున్నానని పిదల రంగారెడ్డి అన్నారట.

మొత్తంమీద కాంగ్రెసు అధిష్టాన వర్గం వారు లోక్యం కలిగించుకోనట్లపోతే పిదతల్లి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడవుతారనడంలో సందేహము లేదు.

ఎదుటివర్గంవారుకాక తన వర్గంలోకూడా తనకు సంపూర్ణ విశ్వాసం లేనివారికి కాంగ్రెసు తాయకమైన ఏ పదవినీ కట్టబెట్టడం సంజీవరెడ్డిగారికి ఇష్టంలేదన్నమాట. అంటే అధికారం సంపూర్ణంగా తమహస్తాల్లోనే ఉండాలనీ, తమ ఆ స్థితిలో ఉన్నంతవరకు ఏకపత్రాధిపత్యం తమకుండవలసిందే కాని, ఇతరులతో పాత్ర ఆయనకు ఇష్టంఉండదు. ఆయన స్వభావం తెలిసిన వారెవరికీ ఇది ఆశ్చర్యాన్ని కలిగించదు.

డాక్టర్ చెన్నారెడ్డిగారు, కాంగ్రెసు అధ్యక్షునికి ముఖ్యమంత్రితో తమ సంభాషణలు ఎలా విఫలమైందీ వివరిస్తూ ప్రాకారనీ, ముందు తీసుకోవలసిన చర్యగురించి మార్గదర్శకత్వం కోరారనీ తెలుస్తోంది.

(14-4-58.)

---

## 'పద్మశ్రీ' నర్గీసుకు జరిమానా

---

ఒక పోలీసు ఉద్యోగి నిర్వర్తించవలసిన విధులకు అడ్డువచ్చి దౌర్జన్యం చేసినందుకు బొంబయిరాజధాని మేజస్ట్రేటు, పద్మశ్రీ శ్రీమతి నర్గీసుకు రు. 25 లు జరిమానా విధించిరి.

---

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

ఏప్రిల్ 20 తేదీ మొదలు మేనెల 18 తేదీవరకు వైశాఖమాసము.

### వృష్టి

ఆదియందు కుజచలన అంత్యమందు శనిచలన ఇట్లు రైతుశనుల కనుకూలమగు సామాన్యవృష్టియుండును.

### అర్ఘ

ఎల్లవస్తుజాలములకు గిరాకి తెల్లవస్తుజాలములకు నిలకడయుండును.

### అరిష్ట

సర్వ సమస్యలయందు పీడాకరములు కలుగును.

### సూర్యగ్రహణమ్

19-4-58 తేది చైత్ర బహుళ అమావాస్య శనివారం ఉదయం 6 గంటలపైన 9 గంటలలోగా సూర్యగ్రహణముండును. త్రిపాదగ్రాసము మున్నాతిక.

### ఏప్రిల్ తిధులు

| | | |
|---|---|---|
| 19 శని | ● అమావాస్య సూర్యగ్రహణం. | ఉ 7-22 గం. వ. |
| 20 ఆది | వైశాఖ శుద్ధపాడ్యమి | ఉ 9-28 గం. వ. |
| 21 సోమ | విదియ | ఉ 10-28 గం. వ. |
| 22 మంగళ | తదియ | మ 11-34 గం. వ. |
| 23 బుధ | చవితి | మ 12-12 గం. వ. |
| 24 గురు | పంచమి | మ 12-21 గం. వ. |
| 25 శుక్ర | షష్టి | మ 12- 3 గం. వ. |

---


## ఆఫీసుబాయ్ కావలెను

మా ఆఫీసుకు ఒక ఆఫీసుబాయ్ కావలెను. జీతం వగైరా సముఖమున.

—మేనేజరు - జమీన్‌రైతు.


## వార్తలు - వ్యాఖ్యలు

(4వ పేజీ తరువ)

రించారు. పరిశీలనకు పే కమిషనుకూడా నియమించారు. పెలవుకెట్టితమనిరసనను తెలియచేస్తామన్నందుకు ప్రభుత్వోద్యోగులను నిందించతేము. వీరి యీ చర్యను తిరుగుబాటుగా అపార్థంచేసుకోడంకూడా పొరబాటుగా వుంటుంది. నిత్యజీవితావసర వస్తువులధరలు దినదినమూ పెరుగుతూ జీవితం దుర్భరమౌతున్న యీ రోజులలో, ప్రభుత్వమిచ్చే స్వల్పజీతాలతో వుద్యోగులు ఎట్లా కాలక్షేపంచేయగలరు? క్షుద్బాధతో, సంసార వ్యాకులాలతో, మానసిక బాధలతో ఆఫీసుకు హాజరయ్యే ఉద్యోగి ఏమిపనిచేస్తాడు? ఏవిధంగా దేశానికుపకరిస్తాడు? ఎంతమాత్రం ప్రభుత్వంమీద విశ్వాసంతో వ్యవహరించగలడు? కావున ఏవిధంగానైనా, కేంద్ర ఉద్యోగుల జీతాలమేరకైనా, రాష్ట్రోద్యోగుల జీతాలు పెంచి, దేశాభివృద్ధి కార్యక్రమంలో వుత్సాహవంతమైన వారి సహకారాన్ని తీసుకోవలసివున్నది.

## వార్తలు

● ఆర్థికశాఖ వుపమంత్రిణిగా నియమితురాలైన శ్రీమతి తారకేశ్వరిసిన్హా ప్రమాణస్వీకారానికి పార్లమెంటు సభ్యులు ఆలస్యంగా పోయిందట. ఇది రాజ్యాంగ పెద్దను అగౌరవపరచడంగా అధికార్లు భావించారట. ఈ మెల్లగా దేముడైన లక్ష్మీనారాయణన్‌, మరో ఉపమంత్రి రామస్వామి హనుమంతయ్య ప్రార్ధించి ప్రసాదం తీసుకొని ప్రమాణస్వీకారానికి పోయారట.

● పార్లమెంటులోని ప్రజాసోషలిస్టు, సోషలిస్టు, రివల్యూషనరీసోషలిస్టు, ఫార్వర్డ్ బ్లాకు సభ్యులందరూ కలసి ఒక ఐక్య అభ్యుదయ వర్గంగా వ్యవహరిస్తారట. వీరి సంఖ్య 57. అమృతసర్ మేలుకొలుపు సర్వసమానంగానే వుంటుంది యీ సమైక్యత.

● రష్యావారి రెండవ కాలచంద్రుడు 5 మాసాల 10 రోజులలో 2351 భూ ప్రదక్షిణాలు గావించి, 14 తేది అమెరికా సమీపంలో క్రిందపడిపోయాడట— లైకా శవంతో కూడా!

● నయాపైసలవల్ల బొంబయి నగరంలోని బస్సు, ట్రాము సర్వీసులకు యీ ఒక్క సంవత్సరంలో 16 లక్షల రూపాయలు నష్టమట.

---






Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparajuvari St. Nellore.